జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కృష్ణ | మంగళవారం 6 అక్టోబర్ 2026 | సంపుటి : 01 | సంచిక :263 | పేజీలు : 12 | వెల : 3/- | PRGI No. APTEL/26/A0119,

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి చతుష్పాద

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967



## భారత్-అమెరికా వాణిజ్య చర్చల్లో స్తబ్దత ఏర్పడింది

- భారత్-అమెరికా వాణిజ్య చర్చలపై నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు
- ప్రస్తుతం వాణిజ్యం భారత్‌కే అనుకూలంగా ఉందని వెల్లడి
- వాణిజ్య లోటును తగ్గించుకోవాలని అమెరికా భావిస్తోందని వ్యాఖ్య
- ఈయూ ఒప్పందాన్ని విజయవంతమైన ఉదాహరణగా చూపిన ఆర్థిక మంత్రి

## గ్రామీణ తాగునీటి కష్టాలకు చెక్

- వివేకా హత్య, లిక్కర్ స్కామ్‌పై సమాధానం చెప్పే ధైర్యం ఉందా?: చంద్రబాబు
- ప్రొద్దుటూరులో రూ.30,156 కోట్లతో 'అమరజీవి జలధార' పథకం
- ప్రారంభించిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- 90 లక్షల కుటుంబాలకు కుళాయిల ద్వారా సురక్షిత తాగునీరు అందించడమే లక్ష్యం
- రాయలసీమను హార్టికల్చర్, ఏరోస్పేస్, గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మారుస్తామని హామీ



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి, ముఖ్యంగా రాయలసీమ దశ, దిశ మార్చడమే లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. ప్రొద్దుటూరులో జరిగిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర గ్రామీణాభివృద్ధికి ఇక్కడి నుంచే పొద్దుపొడుపు అవుతుందని అన్నారు. ఈ సభ వేదికగా రూ.30,156 కోట్ల భారీ బడ్జెట్‌తో ప్రతిష్ఠాత్మక 'అమరజీవి జలధార' (జల్ జీవన్ మిషన్ 2.0) పథకానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో కలిసి శ్రీకారం చుట్టారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని 90 లక్షల కుటుంబాలకు ఇంటింటికీ కుళాయి - మిగతా3లో



## వివేకా హత్య కేసులో జగన్ మౌనం నేరాంగీకారమే

- కడప టికెట్ కోసం రూ.40 కోట్ల సుపారీ ఇచ్చారని జగన్‌పై తీవ్ర ఆరోపణలు
- రాయలసీమ, ప్రకాశం జిల్లాలను హార్టికల్చర్ హబ్‌గా మార్చేందుకు ప్రణాళికలు
- పల్లె పండుగ 3.0, జలజీవన్ మిషన్‌తో రాష్ట్రంలో అభివృద్ధి పనులు వేగవంతం
- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ

**అమరావతి**

సొంత బాబాయ్ వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో దర్యాప్తు సంస్థలన్నీ ఆధారాలతో తాడేపల్లి ప్యాలెస్ వైపే చూపిస్తున్నప్పటికీ, మాజీ ముఖ్యమంత్రి జగన్ మౌనం వహించడం ఆయన నేరాన్ని అంగీకరించడమేనని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తీవ్రంగా ధ్వజమెత్తారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, కడప ఎంపీ టికెట్ కోసం ఏకంగా రూ.40 కోట్ల - మిగతా3లో



## చట్టం ప్రజలకు అర్థమయ్యేలా ఉండాలి

- న్యాయంలో మానవీయ కోణం కీలకం
- సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు
- న్యాయవ్యవస్థ పనితీరుపై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు
- చట్టం అందరికీ అర్థమయ్యేలా ఉండాలని, న్యాయంలో కరుణ కీలకం అని స్పష్టం
- ముగ్గురు హైకోర్టు చీఫ్ జస్టిస్‌లను సుప్రీం కోర్టు న్యాయమూర్తులుగా నియమించిన కేంద్రం

## ప్రాజెక్టుల గ్రౌండింగ్‌పై ప్రత్యేక దృష్టి

- ఎస్ఐపీబీ ద్వారా 388 ప్రాజెక్టులకు ఆమోదం
- భారీ పెట్టుబడులను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడంపై ప్రభుత్వం దృష్టి సారించింది
- ఎస్ఐపీబీ ద్వారా 388 ప్రాజెక్టులకు ఆమోదం లభించింది
- సుమారు రూ.14 లక్షల కోట్ల పెట్టుబడులు 10.79 లక్షల మందికి ఉపాధి అవకాశాలు



## నైపుణ్యాభివృద్ధికి పెద్దపీట

- 2029 నాటికి 4-స్టార్.. ప్రభుత్వ స్కూళ్లపై మంత్రి లోకేశ్ సమీక్ష.. అధికారులకు కీలక ఆదేశాలు!
- ఏడాదిలోగా వన్-స్టార్ స్కూళ్లను టూ-స్టార్‌గా మార్చాలని ఆదేశం
- 2029 నాటికి రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో 4-స్టార్ సదుపాయాల కల్పన లక్ష్యం
- ఈ ఏడాది 5 లక్షల మంది విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలని నిర్ణయం
- ఏజెన్సీ ప్రాంత పాఠశాలల అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచన



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఈ విషయంలో నిర్దేశిత లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా చేరుకోవాలని రాష్ట్ర ఐటీ, విద్య, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. పాఠశాలల్లో వసతుల కల్పన, నైపుణ్యాభివృద్ధి అంశాలపై సోమవారం ఉండవల్లిలోని తన నివాసంలో ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. ఏడాదిలోగా రాష్ట్రంలోని వన్-స్టార్ - మిగతా3లో



## ఇది అస్థిరత యుగం

- కానీ సవాళ్లను అధిగమిస్తామనే నమ్మకం ఉంది'
- కేంద్రమంత్రి జైశంకర్ కీలక వ్యాఖ్యలు
- ప్రపంచం ఘర్షణలు, టారిఫ్స్ అస్థిరతతో ఫ్లక్స్ యుగంలోకి వెళ్తోందన్న జైశంకర్
- భారత్ సవాళ్లను సమర్థంగా ఎదుర్కొంటుందని ఆశాభావం
- రష్యా- ఉక్రెయిన్ యుద్ధం ముగింపునకు చర్చలు, దౌత్యమే మార్గమని చెప్పిన విదేశాంగ మంత్రి

## రాయలసీమ పౌరుషమంటే గొడ్డలి పోట్లు కాదు.. అభివృద్ధి

- ప్రొద్దుటూరులో రూ.30,156 కోట్లతో అమరజీవి జలధార పథకానికి శ్రీకారం
- గత ప్రభుత్వం జలజీవన్ మిషన్ నిధులను నిర్వీర్యం చేసిందని తీవ్ర విమర్శ
- పులివెందుల, అరకులోనూ వివక్ష లేకుండా అభివృద్ధి పనులు చేస్తున్నామని వెల్లడి
- ఇది కక్షసాధింపుల ప్రభుత్వం కాదు, ప్రజాభివృద్ధి ప్రభుత్వమని స్పష్టీకరణ



**అమరావతి**

"యుద్ధం వచ్చినప్పుడు, హద్దులు దాటినప్పుడు నా గొంతు ఎలా ఉంటుందో మీకు తెలుసు. కానీ ఇది శాంతి సమయం. ప్రజలకు అభివృద్ధి చేయాల్సిన సమయం. అందుకే రాయలసీమ పౌరుషానికి తగిన స్పీచ్ మాట్లాడట్లేదు. రాయలసీమ అభివృద్ధికి అవసరమైన విధంగా మాట్లాడుతున్నా. గొడవలు, కొట్లాటలు, గొడ్డలి పోట్లు కాకుండా అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్దాం" అంటూ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ రాయలసీమ పౌరుషాన్ని ప్రస్తావిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గొడవలకు, పౌరుషానికి ప్రతీకగా నిలిచిన ఈ నేల రూపురేఖలను అభివృద్ధి పథంలో మార్చాలని ఆయన పిలుపునిచ్చారు. కడప జిల్లా ప్రొద్దుటూరులో ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి రూ.30,156 కోట్ల విలువైన 'అమరజీవి జలధార' పథకానికి శంకుస్థాపన చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో పవన్ కల్యాణ్ తనదైన శైలిలో ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు పేరు మీద ఈ బృహత్తర - మిగతా3లో



## భారత్ కీలక శక్తిగా ఎదుగుతోంది

- ఏఐ, వాణిజ్యంలో కలిసి పనిచేస్తాం
- స్విస్ ప్రెసిడెంట్ గై పార్మెలిన్
- గ్లోబల్ గవర్నెన్స్, డిప్లొమసీలో భారత్ కీలక శక్తిగా ఎదుగుతోందని స్విట్జర్లాండ్ అధ్యక్షుడి ప్రశంసలు
- 2027 లో జెనీవాలో నిర్వహించే గ్లోబల్ ఏఐ సమిట్‌కు భారత్ భాగస్వామ్యాన్ని కోరిన గై పార్మెలిన్

## ప్యాపిలిలో వీఆర్ఏల వినూత్న నిరసన 20వ రోజుకు చేరిన దీక్ష



**(ప్రజాజ్యోతి న్యూస్) ప్యాపిలి:** అక్టోబర్ 5 ప్యాపిలి పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయం వద్ద వీఆర్ఏలు చేపట్టిన సహాయ నిరాకరణ దీక్ష 20వ రోజుకు చేరింది. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ వీఆర్ఏలు వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఒంటి కాలిపై నిలబడి, పిడికిలి బిగించి నిరసన వ్యక్తం చేశారు.తమ న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు తమ పోరాటం ఆగదని వీఆర్ఏలు స్పష్టం చేశారు.

## నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డిగారిని కలిసిన సిపిఐ.




**నంద్యాల:అక్టోబర్=05** ప్రజాజ్వోతి జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె. రామాంజనేయులు, జగదీష్, రామచంద్రయ్య, సిపిఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్. రంగ నాయుడు, సహాయ కార్యదర్శి ఎస్. బాబా ఫకృద్దీన్, కార్యవర్గ సభ్యులు పి. సుంకయ్య, రమేష్ బాబు,తదితరులు పాల్గొన్నారు

## చొప్పెల్ల గ్రామంలో శ్రీ బాలగణపతి యూత్ ఆధ్వర్యంలో ఘనంగా మహా అన్నసంతర్పణ.



**ఆలమూరు, అక్టోబర్ 5(ప్రజాజ్యోతి):**ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామంలోని సుంకర సోమన్న బట్టి ఎదురుగా ఉన్న తుపాకులగూడెంలో శ్రీ బాలగణపతి యూత్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి మహోత్సవాల 21వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం అతి భారీ ఎత్తున మహా అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.గ్రామ ప్రజల సహకారంతో శ్రీ బాలగణపతి యూత్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అన్నసంతర్పణ కార్యక్రమానికి చొప్పెల్ల గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా సుమారు 5 వేల మందికి పైగా భక్తులు స్వామివారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు.అన్నసంతర్పణ కార్యక్రమం విజయవంతం కావడానికి విరాళాలు అందించిన దాతలకు, పాల్గొన్న భక్తులకు, గ్రామ ప్రజలకు,శ్రీ బాలగణపతి యూత్ ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా అన్నప్రసాదం వడ్డనలో సేవలందించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తుపాకులగూడెం శ్రీ బాలగణపతి యూత్ ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువత, భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## 31వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా వలి భాష?




**ప్రజా జ్యోతి నందికొట్కూరు** నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలోని 31వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా జనసేన ముస్లిం మైనార్టీ నాయకులు వలి భాష పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. వార్డు ప్రజల సమస్యలను దగ్గరుండి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.వార్డులో తాగునీరు, పారిశుద్ధ్యం, డ్రైనేజీ, రహదారులు, వీధి దీపాలు తదితర మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. 31వ వార్డు అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ అన్ని వర్గాల ప్రజలను కలుపుకుని ముందుకు సాగుతానని వలి భాష తెలిపారు. వార్డు ప్రజలు తనకు అవకాశం కల్పిస్తే ప్రజా సమస్యల పరిష్కారం, మౌలిక వసతుల మెరుగుదలకు కృషి చేస్తానని అన్నారు.

## వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని 20వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష.




**ఆలమూరు అక్టోబర్ 5(ప్రజాజ్యోతి):**వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఆలమూరు మండల గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష సోమవారం 20వ రోజుకు చేరుకుంది.మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఉన్న ధర్నా చౌక్‌లో వీఆర్ఏలు రిలే నిరాహార దీక్ష నిర్వహించి తమ నిరసనను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆలమూరు మండల వీఆర్ఏల సంఘం అధ్యక్షుడు తాతపూడి ఇస్సాక్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పే స్కేల్ ఇవ్వాలని, అర్హులైన వారికి పదోన్నతి కల్పించాలని, మరణించిన వీఆర్ఏ కుటుంబాల్లో ఒకరికి కారుణ్య నియామకం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు మండల గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం అధ్యక్షుడు తాతపూడి ఇషాక్, సెక్రటరీ కంతేటి శివరామారావు, ఉపాధ్యక్షుడు భువనగిరి ఏసు, సలహాదారుడు గూనపల్లి నాగేశ్వరరావు, ట్రెజరర్ కుందేటి శ్రీను, సభ్యులు యార్లగడ్డ జీవరత్నం, ఏడిద వెంకటాద్రి, బూరీగ మంగా లక్ష్మీ, చోడవరపు రామలక్ష్మి, కోట లక్ష్మీ, షేక్ బషీర్ బిబి,మండల వీఆర్ఏలు దీక్షలో పాల్గొన్నారు.

## ఘనంగా అంగన్వాడి ఉత్సవం నెలరోజుల పోసకాహార వేడుక.



**కోవెలకుంట్ల:అక్టోబర్=05** ప్రజాజ్వోతి కోవెలకుంట్ల పట్టణంలోని తొమ్మిదవ అంగన్వాడి సెంటర్ నందు పోసణ మాసోస్తవం మండల సూపర్వైజర్ పి.వి.శివమ్మ గారి ఆధ్వర్యంలో పోషణ మాసొస్తవాలు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా సూపర్వైజర్ పీవీ శివమ్మ మాట్లాడుతూ ఈనెల 9వ తేదీ నుంచి అక్టోబర్ 8వ తేదీ వరకు నెలరోజుల పాటు జాతీయ పోషణ మాసొస్తవాలు జరుపుకుంటాము పోషణ మాసొస్తవాలు ముఖ్య ఉద్దేశం గర్భిణీలు, బాలింతలు సమతుల్య ఆహారం తీసుకోవాలి. అలాగే ఆకుకూరలు కూరగాయలు పాలు గుడ్లు , చాపలు పండ్లు మరియుచిరుధాన్యాలు వాడాలని అంగన్వాడి సెంటర్ నందు సంపూర్ణ ఆరోగ్య పిల్లల కొరకు ఇచ్చు పాలు, గుడ్లు, బాలామృతం, చెక్కిలు, ఖర్జూరాలు. రాగి పిండి, అటుకులు రాగి జావ పిల్లలకు సెంటర్ నందు పిల్లలకు ఇవ్వబడును కా వునా తల్లులందరూ తమ పిల్లలను అంగనవాడి సెంటర్ కు పంపి సంపూర్ణ ఆరోగ్య వంతల గా పిల్లలను ఉంచుకోవాలని తెలియజేస్తున్నాము ఈ కార్యక్రమానికి ఏఎన్ఎం కె.సువర్ణ, సచివాలయం ఎమ్మెస్ కే. శ్రీలత ఆశ వర్కర్లు గర్భవతులు బాలింతలు అంగన్వాడి వర్కర్ కే బ్రహ్మమతి హెల్పర్ నూర్జహాన్ మొదలగు వారు

## కవిటం అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో మహా పోషణ ఉత్సవం.



**పోడూరు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. అక్టోబర్ 5..** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 25ఏళ్ళ ప్రజాసేవ సందర్భంగా జరుగుతున్న సేవా సంకల్ప్ లో భాగంగా కవిటం హైస్కూల్ ఆవరణలో సోమవారం అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో మహా పోషణ ఉత్సవం ఘనంగా జరిగింది.అంగన్వాడి ప్రాజెక్ట ఆఫీసర్ సిహెచ్ ఇందిర ఆదేశాల మేరకు ఐసిడిఎస్ సూపర్వైజర్ కే మోహన రాణి పోష్టికాహారము విలువలను అంగన్వాడీ కేంద్రాలలో అందిస్తున్న ప్రభుత్వ పథకాలను వివరించారు. ఒక గర్భిణీ ఆరోగ్యంగా ఉంటేనే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారు కాబట్టి గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారము తీసుకోవాలన్నారు. ఎప్పటి కప్పుడు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. అంగన్వాడీ కార్యకర్తలకు పోడూరు మండలబీజేపీ అధ్యక్షులు రమేష్ శెట్టి కూటమి నాయకులు కలిసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు అంగన్వాడి కార్యకర్తలు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## సర్వర్ పని చేయక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు




**ప్రజా జ్యోతి చెన్నూరు అక్టోబర్ 5** సచివాలయాలు, మీసేవ ద్వారా అందించే ఏపీ పోర్టల్ సేవలు సర్వర్ పనిచేయక జిల్లా వ్యాప్తంగా గత ఆరు రోజుల నుండి ప్రజలు, విద్యార్థిని విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సోమవారం సాయంత్రం వరకు సర్వర్ పని చేయలేదని సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ తెలిపారు. ఎప్పుడు ఇన్ని రోజులు ఇలా జరగలేదని అన్నారు. కుల. ఆదాయ, ఓ బి సి పత్రాల కోసం విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలు చెన్నూరు లోని సచివాలయం వద్దకు వస్తున్నారు గత ఆరు రోజుల నుంచి జిల్లావ్యాప్తంగా జిల్లా సర్వర్లు పనిచేయడం లేదని తిరిగి వెనక్కి పంపిస్తున్నారు. చెన్నూరు పరిధిలోని నీట్ పరీక్షల్లో ఉత్తమ ర్యాంకు విద్యార్థి అదేవిధంగా ఎయిమ్స్ పరీక్ష అప్లై చేసుకునేందుకు ఓ బి సి, కుల ధ్రువీకరణ పత్రాల కోసం విద్యార్థులు నిరీక్షిస్తున్నారు. సచివాలయం సిబ్బంది నీ సర్వర్ ఎప్పుడు పని చేస్తుందో అడగ్గా తెలియదు లేదని, ఎప్పుడు పని చేసినా దరఖాస్తులు చేస్తామని అన్నారు. దరఖాస్తు చేసుకునేందు కు సమయం దగ్గర పడే కొద్ది విద్యార్థులు ఆందోళన నెలకొంది. త్వరగా ఈ సమస్యకు పై అధికారులు పరిష్కారం చూపాలని పై అధికారులు కోరుచున్నారు

## జల్ జీవన్ మిషన్ కార్యక్రమానికి టీడీపీ శ్రేణుల తరలింపు



**ప్రజా జ్యోతి న్యూస్** ప్రొద్దుటూరులో నిర్వహిస్తున్న జల్ జీవన్ మిషన్ కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్ హాజరుకానున్న నేపథ్యంలో టీడీపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి ఆధ్వర్యంలో ఉప్పాగు ప్రాంతం నుంచి టీడీపీ కార్యకర్తలు, నాయకులు కార్యక్రమానికి బయలుదేరారు.ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ కార్యకర్తగా కావేటి మధు కార్యక్రమానికి హాజరయ్యేందుకు శ్రేణులతో కలిసి ప్రొద్దుటూరుకు తరలి వెళ్లారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పాల్గొనే కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగారు. జల్ జీవన్ మిషన్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీటిని అందించడమే లక్ష్యంగా చేపడుతున్న కార్యక్రమాలపై ప్రజల్లో ఆసక్తి నెలకొంది. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఉప్పాగు నుంచి ప్రజలు, టీడీపీ శ్రేణులు తరలివెళ్లడంతో స్థానికంగా సందడి వాతావరణం నెలకొంది.

## నృత్య పోటీల్లో చెముడులంక నేతాజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థినికి తృతీయ బహుమతి.




**ఆలమూరు అక్టోబర్ 5(ప్రజాజ్యోతి):**రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాలలో తరుణీ తరంగణీ దసరా మహిళా సంస్కృతికోత్సవాల్లో భాగంగా ఆదివారం ఘనంగా నిర్వహించిన ప్రాంతీయ స్థాయి శాస్త్రీయ నృత్య పోటీలలో ఆలమూరు మండలం చెముడులంక నేతాజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థిని గుండుబోగుల దివ్య శ్రీ అద్భుత ప్రతిభ కనబరిచి తృతీయ (3వ) బహుమతి కైవసం చేసుకున్నట్లు పాఠశాల డైరెక్టర్ తుమ్మ శ్రీనివాస్,ప్రిన్సిపాల్ లంకలపల్లి మణికంఠ ఒక ప్రకటనలో తెలిపారు.వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన ప్రతిభావంతులైన నృత్య కళాకారులతో పోటీపడి దివ్య శ్రీ ఈ బహుమతిని సాధించడం విశేషం అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం మూలస్థానం గ్రామానికి చెందిన విద్యార్థిని దివ్య శ్రీని, ఆమె తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందించారు. చిరుప్రాయంలోనే శాస్త్రీయ నృత్యంలో ప్రతిభ చాటి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తెచ్చిపెట్టిన దివ్య శ్రీ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఆమె కళా ప్రతిభ మరింతగా వికసించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,తోటి విద్యార్థులు మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

## లక్ష్యాన్ని పెట్టుకుని.. క్రమశిక్షణతో ముందుకు సాగాలి

**భాస్కర స్కూల్ విద్యార్థులకు చింతూరు డీఎఫ్ఓ రవీంద్రనాథ్ రెడ్డి దిశానిర్దేశం**



**చింతూరు, అక్టోబరు5 ప్రజాజ్యోతి ప్రతినిధి పూసం రాజు** విద్యార్థులు చిన్న వయసు నుంచే తమ భవిష్యత్తుకు ఓ లక్ష్యాన్ని పెట్టుకుని, దాన్ని సాధించేందుకు క్రమశిక్షణతో కష్టపడాలని చింతూరు డీఎఫ్ఓ రవీంద్రనాథ్ రెడ్డి సూచించారు. చింతూరులోని శ్రీ భాస్కర విద్యానికేతన్‌లో నిర్వహించిన మోటివేషన్ క్లాస్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులతో మాట్లాడారు.



**డీఎఫ్ఓ సూచనలు:**

- ఉన్నత చదువులు, మంచి ఉద్యోగాల్లో స్థిరపడేందుకు ఇప్పటి నుంచే చదువుపై శ్రద్ధ పెట్టాలి.
- సమయాన్ని వృథా చేయకుండా ప్రతి నిమిషాన్ని సద్వినియోగం చేసుకోవాలి.
- మొబైల్ ఫోన్‌ను అవసరమైన మేరకే వాడాలి. ఎక్కువసేపు ఫోన్‌లో గడపడం వల్ల చదువుపై ఆసక్తి తగ్గుతుందన్నారు. దాన్ని విజ్ఞానం పెంచుకోవడానికి వాడుకోవాలి.
- మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి. అవి ఆరోగ్యంతో పాటు భవిష్యత్తును నాశనం చేస్తాయని హెచ్చరించారు.

చిన్న వయసులోనే మంచి అలవాట్లను అలవర్చుకుని, క్రమశిక్షణతో చదివితే అనుకున్న లక్ష్యాన్ని తప్పక చేరుకోవచ్చని విద్యార్థుల్లో స్ఫూర్తి నింపారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చిరసాని వేణుగోపాల్ రావు, ప్రిన్సిపాల్ వి. రాంబాబు,ఇా.జ.ా చిరసాని త్రివీణ, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# నంద్యాల పట్టణంలో పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్

**విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు, మౌలిక వసతుల పరిశీలన**

**మంత్రి ఫరూక్ ప్రశ్నలకు చక్కగా సమాధానమిచ్చిన 10వ తరగతి విద్యార్థిని లక్ష్మీ ప్రసన్న కు సన్మానం**



**నంద్యాల, అక్టోబర్ =05:**ప్రజాజ్యోతి రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు, మౌలిక వసతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి మరింత బలోపేతం చేసే కార్యాచరణలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ సోమవారం నంద్యాల పట్టణంలోని పలు పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పట్టణంలోని హోలీ క్రాస్ హైస్కూల్, ఖలీల్ సిద్ధికి హైస్కూల్, సిద్ధికి ఎయిడెడ్ ప్రైమరీ స్కూల్ తదితర మూడు పాఠశాలలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా తరగతి గదులు, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి మౌలిక సదుపాయాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులతో మాట్లాడి విద్యార్థుల హాజరు, పాఠశాల రోజువారీ నిర్వహణ మరియు ఎదుర్కొంటున్న సమస్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల్లోని విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడిన మంత్రి ఫరూక్ , వారి అభ్యసన స్థాయిలను తెలుసుకునేందుకు పలు ప్రశ్నలు వేశారు. ఖలీల్ సిద్ధికి హైస్కూల్ సందర్శన సందర్భంగా పదో తరగతి చదువుతున్న విద్యార్థిని లక్ష్మీ ప్రసన్నను మంత్రి ఫరూక్ పలు ప్రశ్నలు అడగగా, ఆ విద్యార్థిని ఏమాత్రం తడబడకుండా పుస్తకంలోని అంశాలను సమగ్రంగా వివరించింది. విద్యార్థిని ప్రతిభకు, ధైర్యానికి ముగ్ధుడైన మంత్రి ఫరూక్ , ఆమెను ప్రత్యేకంగా అభినందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం మధ్యాహ్నం భోజన పథకాన్ని పరిశీలించి నాణ్యమైన భోజనం విద్యార్థినిలకు అందిస్తున్నారా లేదా అని పరిశీలించాడు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగ సమగ్ర అభివృద్ధికి, నాణ్యమైన విద్యాబోధనకు కట్టుబడి ఉందని, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరచడమే లక్ష్యంగా ఇటువంటి క్షేత్రస్థాయి పర్యవేక్షణలు నిరంతరం కొనసాగుతాయని మంత్రి ఫరూక్ తెలిపారు . పాఠశాలల సమస్యలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ సకాలంలో తగిన దిద్దుబాటు చర్యలు చేపడతామని ఆయన స్పష్టం చేశారు.

## కమలాపురం మాజీ ఎమ్మెల్యే పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డిగారి పరామర్శ



చెన్నూరు మండల ప్రముఖ నేత, మాజీ ఎంపీపీ ముదిరెడ్డి శివరామి రెడ్డి గారి మాతృమూర్తి మరణవార్త తీవ్ర విషాదాన్ని నింపింది.అనారోగ్యంతో తుదిశ్వాస విడిచిన విషయం తెలిసిందే. ఆ సమయంలో కమలాపురం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే శ్రీ పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి గారు అందుబాటులో లేకపోవడంతో అంత్యక్రియలకు హాజరు కాలేకపోయారు.ఈ నేపథ్యంలో ఈరోజు మాజీ ఎమ్మెల్యే పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి గారు నేరుగా శివరాం రెడ్డి గారి నివాసానికి విచ్చేసి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాతృమూర్తి మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా శివరాం రెడ్డి గారిని ఓదార్చి, అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.పరామర్శకు వచ్చిన వారిలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## అర్జీదారులకు అండగా పోలీస్ శాఖ

**సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి**

**ప్రభుత్వ అనుమతి లేని యాప్‌లలో పెట్టుబడులు పెట్టొద్దు ఎస్పీ ఉమామహేశ్వర్**



**బాపట్ల అక్టోబర్ 5 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యాశకు లోనై ప్రభుత్వ అనుమతి లేని యాప్‌లలో పెట్టుబడులు పెట్టి మోసపోవద్దని బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ సూచించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో ఆయన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.భూవివాదాలు, అత్తారింటి వేధింపులు, సైబర్ నేరాలు, ఆర్థిక మోసాలకు సంబంధించి పలువురు అర్జీదారులు తమ సమస్యలను ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. చట్టపరిధిలో విచారించి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు.సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు పాఠశాలలు, కళాశాలలు, రైల్వేస్టేషన్లు, బస్టాండ్లు, రద్దీ ప్రాంతాలతో పాటు సోషల్ మీడియా వేదికగా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. తెలియని లింకులు, అనుమానిత ఏపీకె ఫైళ్లను క్లిక్ చేయవద్దని, మోసానికి గురైతే వెంటనే 1930కు సమాచారం అందించాలని సూచించారు.కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎల్. సుధాకర్, బాపట్ల డీఎస్పీ సిహెచ్. చంద్రమౌళి, పిజిఆర్ఎస్ సెల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కీ.శే. రాయసం కళావతి జ్ఞపకార్థం నిరాశ్రయులకు అన్నదానం




**కోవెలకుంట్ల :అక్టోబర్=05** ప్రజాజ్యోతి కోవెలకుంట్ల వాస్తవ్యులు సోమవారం కీ. శే. రాయసం కళావతి గారి జ్ఞాపకార్థం వారి భర్త వెంకట స్వామి కుమారులు శ్రీకాంత్ శ్రీధర్ విక్కీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరాశ్రయులకు అన్న దానం చేసారు కావున బోజనం తిన్నవారు కీ. శే. రాయసం కళావతి గారి ఆత్మ శాంతించాలని మనస్ఫూర్తిగా దేవుణ్ణి కోరుకుంటున్నారు

## ఎమ్మిగనూరు నూతన డీఎస్పీగా ఏ. శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరణ




**ఎమ్మిగనూరు, అక్టోబర్ 05 (ప్రజా జ్యోతి ):** ఎమ్మిగనూరు నూతన డీఎస్పీగా ఏ. శ్రీనివాస్ పదవి బాధ్యతలు స్వీకరించారు.డీఎస్పీ కార్యాలయంలో ఆయన అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బంది నూతన డీఎస్పీకి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మిగనూరు డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఏ. శ్రీనివాస్, పట్టణం మరియు పరిసర ప్రాంతాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.ప్రజలకు పోలీస్ శాఖ మరింత చేరువగా ఉండేలా చర్యలు చేపడతామని, ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.అలాగే నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించి, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నూతన డీఎస్పీగా ఏ. శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టడంతో పోలీస్ శాఖలో నూతన ఉత్సాహం నెలకొంది. ఈ కార్యక్రమంలో సిఐలు, కంబగిరి రాముడు, చిరంజీవి, ఎస్ఐలు శ్రీనివాసులు, మధుసూదన్, కానిస్టేబుల్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు లింగాలపల్లిలో మహిళలకు ఉచిత వైద్య శిబిరం

**భద్రాచలం ఉదయ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు**

**ఉచితంగా వైద్య పరీక్షలు, మందుల పంపిణీ**

**సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకుల పిలుపు**




**ఎటపాక, అక్టోబర్ 5 (ప్రజాజ్యోతి):** గ్రామీణ మహిళల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా భద్రాచలం ఉదయ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక మహిళా వైద్య శిబిరం నిర్వహించనున్నారు. ఎటపాక మండల పరిధిలోని లక్ష్మీపురం పంచాయతీ పరిధి గల లింగాలపల్లి ఎంపీ స్కూల్ ప్రాంగణంలో ఈ ఉచిత వైద్య శిబిరం జరగనుంది. ఉదయం 8:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:00 గంటల వరకు నిర్వహించే ఈ శిబిరంలో ప్రముఖ ప్రసూతి, స్త్రీల వ్యాధుల నిపుణురాలు డాక్టర్ రేపాక సాత్విక పాల్గొని మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. అనంతరం అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడంతో పాటు తగిన ఆరోగ్య సలహాలు, సూచనలు అందజేస్తారు. ఈ శిబిరంలో గర్భిణులకు పరీక్షలు, ప్రసవ సంబంధిత సమస్యలు, నెలసరి లోపాలు, గర్భాశయ వ్యాధులు, థైరాయిడ్, రక్తహీనత, తెల్లబట్ట, మూత్రకోశ సమస్యలతో బాధపడే మహిళలకు నిపుణుల సమక్షంలో నాణ్యమైన చికిత్స, సలహాలు లభిస్తాయని నిర్వాహకులు వెల్లడించారు. గ్రామీణ ప్రాంత మహిళలు ఆరోగ్య సమస్యలను దాచుకోకుండా, నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలని వారు సూచించారు. లింగాలపల్లి, లక్ష్మీపురంతో పాటు చుట్టుపక్కల గ్రామాల మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# బుట్టాయిగూడెం శివాలయంలో ఘనంగా అన్నప్రసాద సేవ

**సోమవారం భక్తులకు అన్నప్రసాద వితరణ**

**సేవాభావంతో ముందుకొచ్చిన కమిటీ సభ్యులు కుసుమరాజు సురేష్--పద్మావతి దంపతులు**



**ఎటపాక, అక్టోబర్ 5 (ప్రజాజ్యోతి):**పవిత్ర సోమవారం సందర్భంగా ఎటపాక మండలం బుట్టాయిగూడెం గ్రామంలోని శ్రీ శివాలయంలో భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు చేరుకుని పరమేశ్వరునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా తోటపల్లి గ్రామానికి చెందిన ఆలయ కమిటీ సభ్యులు కుసుమరాజు సురేష్ పద్మావతి దంపతులు భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ప్రతి సోమవారం భక్తులు, దాతల సహకారంతో అన్నప్రసాద సేవను కొనసాగిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. సేవాభావంతో ముందుకొచ్చి కార్యక్రమాన్ని నిర్వహించిన కుసుమరాజు సురేష్--పద్మావతి దంపతులను భక్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు. సోమవారం సందర్భంగా ఆలయ ప్రాంగణం శివనామస్మరణతో మారుమోగింది.

# అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే వేగేశన శ్రీకారం



**మురుకుండపాడులో లిఫ్ట్ ఇరిగేషన్ పునఃప్రారంభం.**

**జమ్ముపాలెంలో సీసీ రోడ్లకు శంకుస్థాపన**

**బాపట్ల అక్టోబర్ 5 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల నియోజకవర్గంలో సాగునీరు, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం బాపట్ల మండలం మురుకుండపాడులో లిఫ్ట్ ఇరిగేషన్ ఆయకట్టును పునఃప్రారంభించడంతో పాటు, జమ్ముపాలెం గ్రామంలో పల్లె పండుగ,3.0లో భాగంగా నూతనంగా మంజూరైన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.మురుకుండపాడు లిఫ్ట్ ఇరిగేషన్ పునఃప్రారంభంతో ఆయకట్టు పరిధిలోని రైతులకు సాగునీటి సౌకర్యం మరింత అందుబాటులోకి రానుంది. అదే విధంగా జమ్ముపాలెంలో సీసీ రోడ్ల నిర్మాణం పూర్తయితే గ్రామంలోని పలు ప్రాంతాల్లో రాకపోకలకు మెరుగైన సౌకర్యం కలగనుంది. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధితో పాటు రైతుల సాగునీటి అవసరాలకు అనుగుణంగా పనులకు ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను దశలవారీగా అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.కార్యక్రమాల్లో బాపట్ల మార్కెట్ యార్డు చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డితో పాటు తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయులు రామాంజనేయులుకు ఘన సన్మానం.



**పాలకొల్లు ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. అక్టోబర్ 5:** అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని గమళ్ళపేట జై భీమ్ యువసేన ఫౌండేషన్ -- ఆధ్వర్యంలో గమళ్ళపేట ఎంపీపీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. రామాంజనేయులును గ్రామ పెద్దలు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జై భీమ్ యువసేన ఫౌండేషన్ అధ్యక్షులు గెడ్డం సునీల్ సునీల్ గవాస్కర్ మాట్లాడుతూ, రామాంజనేయులు పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించిన అతి తక్కువ కాలంలోనే విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తుల మన్ననలు పొందారన్నారు. విద్యార్థులను సొంత బిడ్డల్లా భావిస్తూ, కేవలం పాఠ్యాంశాల బోధనకే పరిమితం కాకుండా వారిలో దాగి ఉన్న సృజనాత్మకత, ప్రతిభను వెలికితీసేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని కొనియాడారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి, అవసరమైన సందర్భాల్లో తన సొంత ఖర్చులతో వారికి సహాయం చేస్తూ పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల సంక్షేమానికికృషి చేస్తున్న ప్రధానోపాధ్యాయులు రామాంజనేయులు ను అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సన్మానించడం తమకు ఎంతో ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయురాలు జెస్సికల, విష్ణు బాలాజీ, గ్రామ మాజీ అధ్యక్షులు మోహన్ రావు, ఆరిగెల రవి, నరసింహారావు, బుల్లబ్బాయి, రాజకుమార్, సన్నీ, విజయ్ కుమార్, వెంకటేశ్వర్లు, విద్యా కమిటీ చైర్మన్ ప్రియాంక, వసంతం, రమేష్, ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సిద్దేశ్వర దేవాలయానికి మైక్ సెట్ విరాళం



**గుంతకల్లు అక్టోబర్ 5 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని పక్కిరప్ప రోడ్డులోని శ్రీ సిద్దేశ్వర స్వామి దేవాలయా నికి భక్తుల సౌకర్యార్థం దాతలు చంద్రశేఖర్, గిరిజా మైక్ సెట్ ను అందజేశారు. ఆలయ అర్చకులు రాజశేఖర్ మైక్ సెట్ ను స్వీకరించి, వారిద్దరికీ స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.

## చింతూరు ఐటీడీఏ పరిధిలో ఫస్ట్ క్లాస్ కోర్టు ఏర్పాటు చేయాలి

-- అఖిలపక్షాల ఏకగ్రీవ తీర్మానం



**కూనవరం అక్టోబర్ 5. ప్రజా జ్యోతి కూనవరం:** పోలవరం జిల్లా కూనవరం మండల కేంద్రంలో అఖిలపక్షాల ఆధ్వర్యంలో సోమవారం అత్యవసర సమావేశం నిర్వహించారు. పోడియం అప్పారావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో చింతూరును కేంద్రంగా చేసుకుని ఫస్ట్ క్లాస్ కోర్టు, అడిషనల్ కోర్టు, మొబైల్ కోర్టు ఏర్పాటు చేయాలని అఖిలపక్ష నాయకులు, న్యాయవాదులు, పాత్రికేయులు ఏకగ్రీవంగా తీర్మానించారు.చింతూరు ఐటీడీఏ పరిధిలోని నాలుగు మండలాల్లో వివిధ ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నప్పటికీ, కోర్టు సౌకర్యం అందుబాటులో లేకపోవడంతో ప్రజలు న్యాయపరమైన అవసరాల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని సమావేశంలో పేర్కొన్నారు. దీంతో ప్రజలకు సమయం, ఆర్థిక భారం పెరగడంతో పాటు ముఖ్యంగా గిరిజన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ప్రజలు ఎదుర్కొంటున్న న్యాయపరమైన సమస్యలను దృష్టిలో ఉంచుకుని చింతూరు కేంద్రంగా ఫస్ట్ క్లాస్ కోర్టుతో పాటు అవసరమైన మేరకు అడిషనల్ కోర్టు, మొబైల్ కోర్టు ఏర్పాటు చేయాలని అఖిలపక్ష సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు.ఈ తీర్మానాన్ని ప్రభుత్వానికి నివేదిక రూపంలో అందజేసి, చింతూరు ఐటీడీఏ పరిధిలో కోర్టుల ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరనున్నట్లు అఖిలపక్ష నాయకులు తెలిపారు.ఈ సమావేశంలో యడవల్లి భాస్కర్ రావు, సున్నం వెంకటరమణ, నోముల రామారావు, దాసరి నరేంద్ర, ఆలూరి కోటయ్య, కుంజా అనిల్, మచ్చ వినయ్ ప్రసాద్,పదముత్యం ప్రతాప్, జుత్తుక సూర్యచందరరావు,మోసం సంజీవరావు, సోడే ముత్తయ్య, శ్రీమంతుల సతీష్, శ్రీమంతుల వెంకటరమణ,కరక రాజ్ కుమార్,కరక పవన్ తదితరులు పాల్గొన్నారు.

## శరన్నవరాత్రి మహోత్సవాల పుస్తకావిష్కరణ



**దువ్వూరు,అక్టోబర్ 05 ( ప్రజా జ్యోతి )** దసరా నవరాత్రుల సందర్భంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల పుస్తకావిష్కరణ కార్యక్రమం సోమవారం ఆలయ కమిటీ అధ్యక్షుడు ఆరవేటి సుబ్బారావు ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్టోబర్ 11 నుంచి 21వ తేదీ వరకు నిర్వహించనున్న శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలకు సంబంధించిన కార్యక్రమాల వివరాలతో రూపొందించిన పుస్తకాన్ని అమ్మవారి సన్నిధిలో ఆవిష్కరించడం విశేషమని పేర్కొన్నారు.అమ్మవారి ఆశీస్సులతో నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో విజయవంతంగా జరగాలని ఆకాంక్షించారు. అనంతరం మండలంలోని విలేకరుల ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు పట్టాభి రామయ్య,సివివి స్వామి, రవీంద్రనాథ్, రామకృష్ణ, దేవతి రాము,రవ్వ అశోక్, సత్య నారాయణ,నాగేశ్వరావు, శివయ్య, కిషోర్,ప్రధాన అర్చకులు నరసింహ మూర్తి శర్మ తదితరులు పాల్గొన్నారు

## ఆంధ్రా శబరిమలై అయ్యప్పను దర్శించిన రాజాన సూర్యచంద్ర





**శంఖవరం, అక్టోబరు 5 (ప్రజాజ్యోతి న్యూస్):** నర్సీపట్నం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ రాజాన సూర్యచంద్ర సోమవారం శంఖవరం మండలం సిద్ధివారిపాలెంలో కొలువైన ఆంధ్రా శబరిమలై అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. అనంతరం స్వామివారికి ఇరుముడి సమర్పించి, ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు.ఆలయ ధర్మకర్త, గురుస్వామి కుసుమంచి శ్రీనివాసరావు ఆలయ మర్యాదలతో రాజాన సూర్యచంద్రకు ఘన స్వాగతం పలికారు. అనంతరం శంఖవరం జనసేన నాయకుడు మేకల కృష్ణ సూర్యచంద్రను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా రాజాన సూర్యచంద్ర మాట్లాడుతూ శబరిగిరి తరహాలో సహజసిద్ధమైన 18 కొండల మధ్య అయ్యప్ప ఆలయాన్ని నిర్మించి ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పిన గురుస్వామి కుసుమంచి శ్రీనివాసరావును అభినందించారు. ఆంధ్రా శబరిమలై భవిష్యత్తులో ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా ప్రసిద్ధి చెందుతుందని ఆయన అన్నారు. భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించేలా ఆలయ ప్రాంగణం అభివృద్ధి చెందడం అభినందనీయమన్నారు.

# వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్ లోడ్ పెంచండి

**కలెక్టర్‌కు పురుషోత్తపట్నం రైతుల మొర**

**తరచూ కాలిపోతున్న మోటార్లు.. లో-వోల్టేజీతో తీవ్ర ఇబ్బందులు**

**వెంటనే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ**



**ఎటపాక, అక్టోబర్ 5 (ప్రజాజ్యోతి):** వ్యవసాయ విద్యుత్ సమస్యలతో పంటలు ఎండిపోతున్నాయని, తక్షణమే ట్రాన్స్‌ఫార్మర్ సామర్థ్యాన్ని (లోడ్) పెంచాలని కోరుతూ ఎటపాక మండల పరిధిలోని పురుషోత్తపట్నం రైతులు సోమవారం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. జిల్లా కేంద్రం రంపచోడవరం కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను స్వయంగా కలిసిన అన్నదాతలు తమ గోడును వెళ్లబోసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. గ్రామంలో వ్యవసాయ కనెక్షన్లు పెరగడంతో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌పై తీవ్ర భారం పడుతోందని తెలిపారు. సామర్థ్యం సరిపోక లో-వోల్టేజ్ సమస్యలు తలెత్తుతున్నాయని, ఫలితంగా తరచూ విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో పాటు ట్రాన్స్‌ఫార్మర్లు, స్టార్టర్లు, మోటార్లు కాలిపోతున్నాయని వాపోయారు. సమయానికి పంటలకు నీరు అందక తీవ్రంగా ఆర్థిక నష్టాలను చవిచూడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయాన్ని కాపాడేందుకు విద్యుత్ శాఖ (ఏపీ సీపీడీసీఎల్/ఈపీడీసీఎల్) అధికారులను ఆదేశించి, యుద్ధప్రాతిపదికన అదనపు ట్రాన్స్‌ఫార్మర్ లేదా ఉన్నదాని సామర్థ్యాన్ని పెంచేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రైతుల సమస్యలను శ్రద్ధగా విన్న జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ సానుకూలంగా స్పందించారు. సమస్య తీవ్రత దృష్ట్యా వెంటనే విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి ట్రాన్స్‌ఫార్మర్ అప్‌గ్రేడేషన్ పనులను త్వరితగతిన పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన రైతులు సారెడ్డి ఏడుకొండలు రెడ్డి, సింగిరెడ్డి గోపిరెడ్డి, భోగాల వెంకటరామిరెడ్డి, గొంగడి వెంకటరామిరెడ్డి, ఎల్లారెడ్డి ఏడుకొండలు రెడ్డి, చేకూరి రామ్మోహన్‌రావుతో పాటు పలువురు రైతులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారంలో నాణ్యత ముఖ్యం

**క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రజలకు సంతృప్తికర పరిష్కారం చూపాలి కలెక్టర్ వినోద్‌కుమార్**



**బాపట్ల అక్టోబర్ 5 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ప్రజలు అందజేసే అర్జీలను కేవలం కార్యాలయాల్లోనే పరిష్కరించకుండా, క్షేత్రస్థాయిలో పరిశీలించి నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ వాసుదేవ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆయన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.జిల్లా నలుమూలల నుంచి వివిధ సమస్యలపై 145 అర్జీలు అందినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి అర్జీదారుడి సమస్యను పూర్తిగా తెలుసుకుని, సంబంధిత శాఖల అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. సమస్య పరిష్కారం సాధ్యం కాని సందర్భాల్లో కారణాలను అర్జీదారులకు స్పష్టంగా వివరించి, పునరావృతంగా అదే సమస్యపై అర్జీ చేసే పరిస్థితి రాకుండా చూడాలన్నారు. కార్యాలయాల్లో అధికారిక ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ ఈ,ఆఫీస్ ద్వారానే నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ-ఆఫీస్‌లో పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను నిర్ణీత గడువులోగా పరిష్కరించకపోతే జిల్లా ర్యాంకింగ్‌పై ప్రభావం పడుతుందని పేర్కొన్నారు.ఇదిలా ఉండగా, గత వారం పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంలో ఉత్తమ పనితీరు కనబరిచిన జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ పి. పద్మావతిని కలెక్టర్, జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట శాలువా, జ్ఞాపికతో సత్కరించారు. 1100 కాల్‌సెంటర్ నివేదికలో 5 పాయింట్లకు 2.95 పాయింట్లు సాధించడంతో పాటు ఫ్రీ ఆడిట్‌లో 92 శాతం పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు.హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహనలో భాగంగా నిర్వహించిన రెడ్ రిబ్బన్ కార్యక్రమాల వివరాలను కూడా కలెక్టర్ వెల్లడించారు. సూర్యలంక సమీపంలోని గాయత్రి అపార్ట్మెంట్ నుంచి రెండు కిలోమీటర్ల మేర 5కే రన్ నిర్వహించగా, విద్యాశాఖ ఆధ్వర్యంలో వక్తృత్వ, క్విజ్ పోటీలు నిర్వహించారు. విజేతలకు నగదు బహుమతులు, ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట, ఇన్‌చార్జి డీఆర్వో లవన్న, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# గ్రామీణాభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

**రూ.50 లక్షల నిధులతో సీసీ రోడ్లకు శ్రీకారం!**





**హొళగుంద, అక్టోబర్ 5, ప్రజా జ్యోతి న్యూస్ –** గ్రామీణ అభివృద్ధి కూటిమి ప్రభుత్వంతోనే సాధ్యమని, కూటమిపాలనలో గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధితో రాష్ట్రం ముందుకెళ్తుందని టిడిపి నాయకులు పేర్కొన్నారు. హొళగుంద గ్రామంలో రూ.50 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు కూటమి నాయకులు సోమవారం ఘనంగా భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్,శ్రీమతి వైకుంఠం జ్యోతి, వైకుంఠం శివప్రసాద్‌ల నాయకత్వంలో నియోజకవర్గంలోని ప్రతి గ్రామం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని అన్నారు.గ్రామంలో రహదారుల అభివృద్ధి ద్వారా ప్రజల రాకపోకలకు మరింత సౌకర్యం కలగడంతో పాటు, వర్షాకాలంలో రహదారుల పరిస్థితి కారణంగా ఎదురయ్యే ఇబ్బందులు తగ్గనున్నాయని పేర్కొన్నారు. సీసీ రోడ్ల నిర్మాణ పనులు నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని నాయకులు సూచించారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని నాయకులు తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్న ఆలూరు టిడిపి ఇంచార్జ్ శ్రీమతి వైకుంఠం జ్యోతి కు స్థానికులు ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో టీడీపీ కన్వీనర్ తిప్పయ్య, సీనియర్ నాయకులు రాజా పంపన్న గౌడ్, మాజీ తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి శేషగిరి,సింగిల్ విండో డైరెక్టర్ దుర్గయ్య, ఆదం,ఎర్రిస్వామి, పంపాపతి, ఈరప్ప, అంజి, బకాడి వీరేష్,కోగిలతోట సలీం,వీరేంద్ర,గిరి,అమాన్, తిక్క స్వామి,రారవి సిద్దు,జనసేన, బీజేపీ నాయకులు, టీడీపీ సీనియర్ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఆపరేషన్ త్రిశూల్ అవగాహన 3ఖ రన్






**డ్రగ్స్, రోడ్డు ప్రమాదాల నివారణ, మహిళలు మరియు బాలల భద్రత - 3 ప్రధాన లక్ష్యాలు: సిహెచ్. జీవన, డీఎస్పీ, ఉత్తరమండలం**

**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) అక్టోబర్ 5:** ఆపరేషన్ త్రిశూల్‌పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిశోర్ ఆదేశాల మేరకు ఉత్తర మండలం డీఎస్పీ సిహెచ్. జీవన ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 7 గంటలకు కొరుకొండ సిఐ ఎస్వీవీఎన్ మూర్తి పర్యవేక్షణలో, గోకవరం ఎస్సై లు వి.ఎన్.వి. పవన్ కుమార్ మరియు బి.నాగమణిలు కొరుకొండ సర్కిల్ పోలీస్ స్టేషన్ల సిబ్బంది, ప్రజలు, యువకుల భాగస్వామ్యంతో గోకవరం ధరణి ఫంక్షన్ హాల్ నుంచి గోకవరం బస్టాండ్ వరకు 3ఖ రన్ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ లో మానవహారం చేయించి డీఎస్పీ సిహెచ్. జీవన పాల్గొన్న ప్రజలు మరియు పోలీసు సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగిస్తూ, ఆపరేషన్ త్రిశూల్ 3 ప్రధాన లక్ష్యాలైన డ్రగ్స్ నివారణ, మహిళలు మరియు బాలల భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజలకు వివరించారు. ఈ త్రిశూల్ కార్యక్రమంలో అందరూ భాగస్వామ్యులు అయ్యి దాని లక్ష్యాలను సాధించాలని ఆమె కోరారు.అనంతరం ఆమె త్రిశూల్ లక్ష్యాలు అందరి బాధ్యత అని అందరితో 1. మహిళల భద్రత -- మన బాధ్యత 2. డ్రగ్స్ వద్దు -- ఫిట్‌నెస్ ముద్దు 3. ట్రాఫిక్ నిబంధనలు పాటిద్దాం -- రోడ్డు ప్రమాదాలను అరికడదాం అనే స్లొగన్స్ అందరితో చెప్పించారు.

## వెంకన్నగూడెంలో ఘనంగా 'సేవా సంకల్ప అభియాన్'

పోషణ్ మాసం వేడుకల్లో పోషకాహారం, మహిళా --శిశు ఆరోగ్యంపై అవగాహన





**కూనవరం, అక్టోబర్ 5: ప్రజా జ్యోతి** కూనవరం ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి వి. మల్లిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 9వ జాతీయ పోషణ్ మాసం--2026 వేడుకల్లో భాగంగా కూనవరం మండలం వెంకన్నగూడెం అంగన్వాడీ కేంద్రంలో 'సేవా సంకల్ప అభియాన్' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమంలో పోషకాహారం, ఆరోగ్య పరిరక్షణ, బాలల సంక్షేమం, గర్భిణీలు--మహిళల ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న పోషకాహార సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ సర్పంచ్, బీజేపీ సీనియర్ నాయకులు కారం ధరయ్య హాజరయ్యారు. అంగన్వాడీ కార్యకర్త రాములమ్మ, అయ్యాలు కారం లక్ష్మి, ఆశా వర్కర్ పుడియం తులసి, గ్రామ పెద్ద పుడియం సీతారామయ్య, గర్భిణీలు, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జగన్నాధపురంలో అంగన్వాడి ఉత్సవం



**పోదూరు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. అక్టోబర్ 5,.** పోదూరు మండలం జగన్నాధ పురం గ్రామం మంగలిగుంట అంగన్వాడి సెంటర్లో పండగ వాతావరణం కల్పించి కూటమి నాయకుల సమక్షంలో అంగన్వాడి ఉత్సవం , పోషణ మహా కార్యక్రమం సిడిపిఓ సిహెచ్. ఇందిర ఆదేశాల మేరకు అంగన్వాడి ఉత్సవం జరిపారు. సూపర్వైజర్ హసీనా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను వివరించారు. ప్రతి గర్భిణీ, బాలింత, ఏడు నెలల నుంచి మూడు సంవత్సరాల పిల్లల, మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లల తల్లులు లబ్ధి పొందాలని, మూడు నుంచి ఆరు సంవత్సరాల ప్రీస్కూల్ పిల్లలని కాన్వెంట్ కి కాకుండా అంగన్వాడికి పంపించాలని గవర్నమెంట్ ప్రవేశపెట్టిన సౌకర్యాలు లబ్ధి పొందాలని, పౌష్టికాహారం తీసుకోవాలని ప్రతి గర్భిణీ, బాలింత, చిరుధాన్యాలు తీసుకోవాలని పిల్లలకి జంక్ ఫుడ్ పెట్టరాదని ప్రతి లబ్ధిదారి పౌష్టికాహారం తో పాటు ఆరోగ్య పరీక్షలు కూడా చేయించుకుని ఇమ్యూనిటీ పవర్ వ్యాధినిరోధక శక్తి కలిగి ఉండాలని వివరించడం జరిగినది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి క్లస్టర్ ఇన్చార్జి రామ్మోహన్ రావు గారు మాట్లాడుతూ అంగన్వాడీకి అందించే సేవా పథకాలు అందరూ లబ్ధి పొందాలని మంచి ఆహారం తీసుకోవాలని ఐరన్ ఫుడ్ తీసుకోవాలని అందరికీ వివరించడం జరిగినది ఈ జిల్లా పార్టీ సెక్రటరీ తెలుగు యువత సాగర్ స్కూల్ చైర్మన్ సురేష్ సంఘ పెద్దలు మహంకాళి ,యేసు, మహేష్ ,భాస్కర్ రావు ఉపాధ్యాయులు ప్రసాద్ రావు గఅంగన్వాడీ కార్యకర్త ఉమా, నాగవేణి, మంగతాయారు సహాయకురాలు మరియమ్మ, అలాగే ఆశా కార్యకర్తలు సుమతి ,సుశీల తదితరులు పాల్గొన్నారు.

## 20వ రోజుకు చేరిన వీఆర్ఏల రిలే నిరాహార దీక్ష.

**గుంతకల్లు అక్టోబర్ 5 (ప్రజా జ్యోతి):** వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందు గుంతకల్లు మండల గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష సోమవారం 20వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా గుంతకల్లు మండల వీఆర్ఏల సంఘం నాయకులు హరి ప్రసాద్, రాజు, రామాంజనేయులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పే స్కేల్ ఇవ్వాలని, అర్హులైన వారికి పదోన్నతి కల్పించాలని, మరణించినా వీఆర్ఏ కుటుంబాల్లో ఒకరికి కారుణ్య నియామ కం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు నాగరాజు, మస్తానయ్య, అరుణ్, వీరపయ్య, తిమ్మప్ప, మహేష్, లాలూ స్వామి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు సువర్ణావకాశం

- కౌశలం ఉద్యోగ మేళాను సద్వినియోగం చేసుకోవాలి
- డిప్యూటీ ఎంపిడిఓ దుంపల అప్పన్న




**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వర్ణ గ్రామం--స్వర్ణ వార్డు కార్యక్రమంలో భాగంగా కౌశలం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉద్యోగ మేళాను మండలం లోని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ ఎంపిడిఓ దుంపల అప్పన్న పిలుపునిచ్చారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 6వ తేదీ మంగళవారం ఉదయం 9 గంటల నుంచి శ్రీకాకుళం జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఉద్యోగ నియామక ప్రక్రియ ప్రారంభం కానుందని తెలిపారు. ఈ ఉద్యోగ మేళాకు ప్రముఖ ప్రీమియర్ ఎనర్జీస్ గ్లోబల్ ఇన్విరాన్ మెంట్ ప్రవైట్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధులు హాజరై అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేయనున్నారన్నారు. ఎంపికైన అభ్యర్థులకు వార్షిక వేతనం రూ.1,64,806 నుంచి రూ.4 లక్షల వరకు అందనున్నట్లు పేర్కొన్నారు.మెకానికల్ ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగాల్లో డిప్లొమా పూర్తి చేసిన వారు, అలాగే ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, ఎలక్ట్రానిక్స్ మెకానిక్, ఇన్స్ట్రుమెంట్ మెకానిక్, మెకానిక్ ఇండస్ట్రియల్ ఎలక్ట్రానిక్స్, టర్నర్, మెషినిస్ట్, వెల్డర్, డీజిల్ మెకానిక్/మెయింటెనెన్స్ మెకానిక్ తదితర ఐటీఐ ట్రేడ్లలో అర్హత కలిగిన 18 నుండి 32 ఏళ్లుగా ఆసక్తి కలిగిన యువకులు ఈ నియామక ప్రక్రియలో పాల్గొనవచ్చునని తెలిపారు. ఎటువంటి పూర్వ అనుభవం లేని ఫ్రెషర్స్‌కు కూడా అవకాశం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ఎంపికైన అభ్యర్థులకు తిరుపతి జిల్లా నాయుడుపేట సమీపంలోని పలచూరు గ్రామంలోని ఏపి. ఐ .ఐ.సి ఇండస్ట్రియల్ పార్క్ లో ఉద్యోగం కల్పించనున్నారని,అర్హత కలిగిన యువకులు ఈ జాబ్ మేళాకు హాజరై ,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద విద్యార్థి సంఘాల ఆందోళన





### కలెక్టర్ కు ఫిర్యాదు....

అన్నమయ్య జిల్లా, గాలివీడు మండలం, వెలిగళ్ళు జిల్లా పరిషత్ పాఠశాలలో ఒక విద్యార్థినితో అసభ్యకరమైన సందేశాలతో బయాలజీ భోధన చేస్తున్నటువంటి వెంకటేశ్వర్లు మీద తల్లి గారు 01.10.2026న వీజూూ 1నాగరాజు గారికి ఫిర్యాదు చేయగా వీజూూ గారు పై సంబంధించిన అధికారులకు అనగా ఙ్జూూ, ఐజూూ గార్లకు సమస్య తెలియచేయకుండా విధులలో నిర్లక్ష్యం వహించిన వీజూూ నాగరాజు గారు మరియు హెడ్ మాస్టర్ సుబ్రహ్మణ్యం గారి మీద క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని అదే విధంగా ఎలాంటి అనుమతులు లేక పోయినా వీజూూ నాగరాజు గారు అక్కడ చదువుతున్నటువంటి విద్యార్థినీల వద్దకు వెళ్లి ఉపాధ్యాయుడు మంచి వ్యక్తి అని అందరూ రాసి ఇవ్వండి లేదా తల్లి ఇచ్చిన ఫిర్యాదు ను వెనక్కు తీసుకోవాలని బెదిరిస్తున్నారు. బెదిరించికడమే కాక ఈ సమస్య మీద ఎవరు విచారణ కు వచ్చినా టీచర్ కు వ్యతిరేఖంగా రాసిస్తే మీరు ఇబ్బంది పెడతారని ఇది అమ్మాయి విషయం సర్దు కొని పోవాలని లేక పోతే మీకే నష్టం అంటూ గట్టిగా హెడ్ మాస్టర్, వీజూూ గార్ల మీద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు అనంతరం కలెక్టర్ గారికి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు వి. ఉత్తన్న, జిల్లా నాయకులు గణేష్, గంగరాజు, జిల్లా అధ్యక్షులు ఆఫ్రిద్, కార్యదర్శి కమలాకర్ నాయుడు పాల్గొన్నారు.

# పోషణ బలపడితేనే బావితరం బలపడుతుంది

### గుండాలలో ఘనంగా పోషణ మాసోత్సవాలు
### అంగన్‌వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి
### సూపర్వైజర్ రాధ పిలుపు




**ఎటపాక, అక్టోబర్ 5 (ప్రజాజ్యోతి):** పోషకాహారం తీసుకోవడమే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తొలి అడుగని, పోషణ బలపడితేనే బావితరం బలపడుతుందని అంగన్‌వాడీ పర్యవేక్షకురాలు (సూపర్వైజర్) రాధ స్పష్టం చేశారు. పోషణ మాసం ఉత్సవాల్లో భాగంగా సోమవారం పోలవరం జిల్లా ఎటపాక మండలం గుండాల గ్రామంలోని 11వ నంబర్ అంగన్‌వాడీ కేంద్రంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సీడీపీవో అరుణ ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమానికి రాధ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలకు ఐవీఆర్ఎస్ కాల్స్ విశిష్టత, ప్రధానమంత్రి మాతృ వందన యోజన పథకం ప్రయోజనాలపై సమగ్రంగా వివరించారు. అనంతరం చిన్నారులకు నులిపురుగుల నివారణ మాత్రలు వేశారు. సభనుద్దేశించి రాధ మాట్లాడుతూ.. చిన్నారుల శారీరక, మానసిక ఎదుగుదలకు బాల్యంలోనే సరైన పౌష్టికాహారం అందించడం అత్యంత కీలకమన్నారు. గర్భిణులు, బాలింతలు పిల్లల ఆరోగ్యంపై కుటుంబ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. స్థానికంగా లభించే ఆకుకూరలు, పప్పు ధాన్యాలు, చిరుధాన్యాలు, కాయగూరలు, పండ్లు, పాలు, గుడ్లు వంటి పోషక విలువలు కలిగిన సమతుల ఆహారాన్ని రోజువారీ మెనూలో భాగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని, సేవలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పోషణ మాసం నిర్వహణ కేవలం సభలకే పరిమితం కాకుండా, ప్రతి గడపకూ చేరాలన్నారు. సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ లోపపోషణ ఉన్న పిల్లలను గుర్తించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. "ఆరోగ్యవంతమైన బాల్యం.. బలమైన భవిష్యత్" లక్ష్యంగా ప్రతి అంగన్‌వాడీ కేంద్రం బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుండాల గ్రామ పంచాయతీ కార్యదర్శి సురేష్, అంగన్‌వాడీ కార్యకర్తలు ఎన్. సరోజిని, సూర్యకుమారి, పుష్పవతి, సుభద్ర, శ్రావణి, ఆయా నాగమణి, ప్రీస్కూల్ చిన్నారులు, బాలింతలు, గర్భిణులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి నడుపుతున్న సెయింట్ పాల్ హై స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఆర్డీవో కు వినతి

### మత ప్రాతిపదికన స్కూల్ ను నడపడం అరికట్టాలి



**గుంతకల్లు అక్టోబర్ 5 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణంలోని ఆలూరు రోడ్డు రామిరెడ్డి కాలనీలో సెయింట్ ఫాల్ హై స్కూల్ ను ఫాదర్ స్టీఫెన్ జోసఫ్ ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి మత ప్రాతిప దికన స్కూల్ ను నడపడం జరుగుతున్నదని, వాటికి సంబంధించిన రికార్డులన్నిం టిని పరిశీలించి విచారణ జరిపి చర్యలు తీసుకోవా ల్సిందిగా కోరుతూ సోమవారం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో గుంతకల్లు రెవిన్యూ డివిజన్ అధికారి (ఆర్డీవో) శ్రీనివాసులుకి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గుంతకల్లు డివిజన్ కమిటీ కార్యదర్శి బి. సురేష్ మాట్లాడుతూ సెయింట్ ఫాల్ స్కూల్ క్రైస్తవ మిషనరీ ట్రస్ట్ పేరుతో రిజిస్ట్రేషన్ చేయించి అన్ని కుల మతాల పిల్లలకు నాణ్య మైన విద్యను అందిస్తూ సాధారణ ఫీజులు తల్లి దండ్రుల నుండి వసూలు చేయవలసి ఉన్నది. కానీ నారాయణ, శ్రీ చైతన్య భాష్యం కార్పొరేట్ స్కూలు కు దీటుగా సెయింట్ పాల్ స్కూల్ యాజమాన్యం ఫీజులు అధిక మొత్తములో తల్లిదండ్రుల నుండి వసూలు చేయడం జరుగుతున్నది. స్కూల్ ప్రాంగణంలో దాదాపుగా ఐదారు కోట్లు ఖర్చుపెట్టి చర్చిని నిర్మించడం స్కూల్లో క్రిస్టియన్ మత పద్ధతులను పిల్లలకు నేర్పించడం స్కూల్ కు సంబంధించి నామమాత్రంగా పరిమిషన్లు తీసుకొని విద్యాశాఖ మున్సిపల్ శాఖ నుండి ఎటువంటి పర్మిషన్లు లేకోకుండా స్కూల్ నడపడం జరుగుతున్నది. అక్కడ పనిచేస్తున్న టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బందికి క్రైస్తవ మిషనరీ స్కూల్ అని తక్కువ శాలరీ లు ఇస్తూ వారికి మతం పేరు చెప్పి గొడ్డు చాకిరీని చేయించుకోవడం జరుగుతున్నది. కావున పై విషయాలన్నీ పరిశీలించి సెయింట్ పాల్ హై స్కూల్ రికార్డులన్నిటి పైన విచారణ జరిపించి చర్యలు తీసుకో వాల్సిందిగా గుంతకల్లు రెవిన్యూ డివిజన్ అధికారి ఆర్డిఓ శ్రీనివాసులుని కోరారు. ఆర్డీవో స్పందిస్తూ అందుకు డిప్యూటీ విద్యాశాఖ అధికారికి విచారణ జరిపి పది రోజుల్లో లోపల నివేదిక ఇచ్చే విధంగా ఉత్తర్వులు ఇవ్వడం జరుగుతుంది. నివేదిక వచ్చిన తర్వాత వాటిని పరిశీలించి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గుంతకల్లు డివిజన్ కమిటీ కార్యదర్శి బి. సురేష్, డివిజన్ కమిటీ సభ్యులు జిలాన్ రామాంజనేయులు, కమిటీ సభ్యులు భాష, నెట్టప్ప, పి డి ఎస్ యు నియోజకవర్గ కార్యదర్శి వినోద్, పట్టణ కార్యదర్శి సాయి తదితరులు పాల్గొనడం జరిగింది.

## శంఖవరంలో లక్ష్మీ గణపతి ఆలయం వద్ద ఘనంగా అన్న సమారాధన

**శంఖవరం, అక్టోబరు 5 (ప్రజాజ్యోతి న్యూస్):** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని శంఖవరంలోని శ్రీ లక్ష్మీ గణపతి దత్త ఆలయం వద్ద సోమవారం అన్న సమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మాజీ ఎంపీపీ పర్వత రాజబాబు చేతుల మీదుగా అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీ లక్ష్మీ గణపతి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదాన్ని వడ్డించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. అన్న సమారాధనలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ పర్వత రాజబాబు మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా భక్తులకు అన్న ప్రసాదం అందించడం ఎంతో పవిత్రమైన సేవా కార్యక్రమమని అన్నారు. అన్నదానం అన్ని దానాల్లోకెల్లా గొప్పదని, భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో ఆధ్యాత్మికతతో పాటు సేవాభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. శ్రీ లక్ష్మీ గణపతి స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ అభివృద్ధికి, భక్తుల సౌకర్యార్థం చేపట్టే సేవా కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దాసరి లోవరాజు, జట్లా రాంబాబు, అడపా దొంగబాబు, కుర్రె సూర్రాజు, పుర్రె రామకృష్ణ, బైరా రాంబాబు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు,





# ఆధునిక సాంకేతికతతోనే వ్యవసాయం

**బాపట్లలో 5 కోట్ల రూపాయలతో నిర్మించిన కోత అనంతర సాంకేతిక పరిజ్ఞాన కేంద్రం ప్రారంభం**

**బాపట్ల అక్టోబర్ 5 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక మార్పులకు అనుగుణంగా రైతులు అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకున్నప్పుడే తక్కువ పెట్టుబడితో అధిక ప్రయోజనాలు పొందగలరని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు . బాపట్ల పట్టణంలోని చిల్లర గొల్లపాలెంలో ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలో రూ.5 కోట్లతో నిర్మించిన కోత అనంతర సాంకేతిక పరిజ్ఞాన కేంద్రం (పి,హెచ్,టి,సి) నూతన భవనాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు.అఖిల భారత సమన్వయ కోత అనంతర ఇంజినీరింగ్ వ్యవసాయ సాంకేతిక పరిశోధన కేంద్రం, వర్క్‌షాప్, శిక్షణ కేంద్ర భవనాలను మంత్రి అచ్చెన్నాయుడు, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ వాసుదేవ ఎమ్మెల్యేలు వేగేశన నరేంద్ర వర్మ, ఏలూరి సాంబశివరావు, ఎం.ఎం. కొండయ్యతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఇంక్యుబేషన్ సెంటర్‌లోని ఆధునిక యంత్ర పరికరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నాణ్యమైన విత్తనాల ఉత్పత్తి, పంటల ప్రాసెసింగ్, వ్యవసాయ ఉత్పత్తులకు మెరుగైన మార్కెటింగ్ అవకాశాలు కల్పించడంలో బాపట్లలో ఏర్పాటు చేసిన కేంద్రం కీలకంగా ఉపయోగపడుతుందన్నారు.



పంటలను ప్రాసెసింగ్ చేసి మంచి ధరకు విక్రయించుకునే అవకాశాలు రైతులకు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. అన్ని కాలాల్లో సాగుకు అనుకూలమైన సాంకేతిక పరిజ్ఞానంపై పరిశోధనలు రైతులకు మేలు చేస్తాయన్నారు.రైతులకు సాగునీరు అందించడంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి తెలిపారు. డ్రోన్లు, ఆధునిక యంత్ర పరికరాలను ఆన్‌లైన్ యాప్ ద్వారా రైతులకు అందుబాటులోకి తెచ్చామని, ప్రతి మండలంలో మూడు క్లస్టర్ హైరింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి పెద్ద యంత్రాలను రైతులకు అందుబాటులో ఉంచుతున్నామని చెప్పారు. వ్యవసాయ శాఖలో ఖాళీల భర్తీకి చర్యలు తీసుకుంటున్నట్లు, మోంథా తుపాను పరిహారం త్వరగా అందేలా చర్యలు చేపడుతున్నట్లు తెలియజేశారు. కరవు మండలాల నేపథ్యంలో రబీ సీజన్‌కు రాయితీ విత్తనాలను అందిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్ఏఆర్ఎస్, లామ్ అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డా. ఎన్.వి.ఎస్.ఎస్. దుర్గాప్రసాద్, పీహెచ్‌టీసీ ప్రిన్సిపల్ సైంటిస్ట్ అండ్ హెడ్ డా. డి.డి. స్మిత్, హార్వెస్ట్ రీసెర్చ్ శాస్త్రవేత్త డా. మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీఐ బోర్డు ఏర్పాటులో కిరికేర-1 సచివాలయ అధికారుల తీవ్ర నిర్లక్ష్యం

**-- 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో జిల్లా అధికారులకు ఫిర్యాదు**

**-- త్వరలోనే బోర్డు ఏర్పాటు చేస్తామని జిల్లా అధికారుల హామీ**

**హిందూపురం: ప్రజా జ్యోతి న్యూస్: అక్టోబర్ 5: శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో అంజి:**సమాచార హక్కు చట్టం ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయం వెలుపల సమాచార అధికారులు అప్పిలేట్ అధికారుల వివరాలతో కూడిన బోర్డును తప్పనిసరిగా ప్రదర్శించాల్సి ఉండగా కిరికేర గ్రామ పంచాయతీ సచివాలయం వన్ అధికారులు మాత్రం ఈ నిబంధనలను బేఖాతరు చేస్తున్నారు. సచివాలయంలో ఆర్టీఐ బోర్డు లేకపోవడంపై ఆర్టిఐ ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ శ్రీ సత్యసాయి జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఏహెచ్ అంజి అనేక పర్యాయాలు ఫిర్యాదు చేసినప్పటికీ స్థానిక పంచాయతీ అధికారులు కనీసం పట్టించుకోకపోవడం వారి నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. పత్రికల్లో వార్తలు వచ్చినా కదలని యంత్రాంగం ఈ విషయమై గత వారంలో ప్రముఖ దినపత్రికలో ప్రత్యేక కథనం ప్రచురితమైనప్పటికీ, స్థానిక అధికారులు ఏమాత్రం స్పందించలేదు. సమాచార హక్కు చట్టాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచాలన్న ప్రభుత్వ ఆశయాలకు ఇక్కడి అధికారుల తీరు గొడ్డలిపెట్టుగా మారింది నేడు ఆర్టిఐ ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ శ్రీ సత్యసాయి జిల్లా వైస్ ప్రెసిడెంట్ అంజి




స్థానిక అధికారుల మొండివైఖరిపై నేడు జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఉన్నతాధికారులను నేరుగా కలిసి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు సమస్యను విన్న జిల్లా అధికారులు సానుకూలంగా స్పందించారు. కిరికేర-1 సచివాలయంలో త్వరట్లోనే ఆర్టీఐ బోర్డును ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు స్థానిక కిరికేర వన్ సచివాలయం అధికారుల పై ఆర్టిఏ ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం పట్ల నిర్లక్ష్యం



అర్జీ రశీదు

PGRS - Collectorate
Monday
Sri Sathya Sai

| | | | |
|---|---|---|---|
| Grievance No | SSTS202610056254 | అర్జీ నమోదు తేది | 05-10-2026 |
| అర్జీ విభాగము | Panchayati Raj-->Gp Administration & Panchayatraj Administration Related->Complaints On Officials /Staff Behaviour | | |
| పేరు | CHINNAPPAIAH GARI ANJI | ఫోను | 9390834004 |
| జిల్లా | Sri Sathya Sai | మండలము | Hindupur |
| సచివాలయము | KIRIKERA1-(R), 11290668 | ప్రస్తుత నివాసం | 3-198, 3-198, KIRIKERA1-(R), 11290668, Hindupur, Sri Sathya Sai |
| పరిష్కరించు అధికారి | 11290668-Panchayati Development Officer,Kirikera1,Hindupur,Sri Satya Sai | | |
| గడువు | 90 Day(s) | పరిష్కరించు గడువు తేది | 03-01-2027 |
| ఎన్రోల్మెంట్ ఆపరేటర్ | ఆపరేటర్-6, జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం, శ్రీ సత్య సాయి | | |

గమనిక! మీ యొక్క ఫిర్యాదు స్థితి కొరకు 1100 టోల్ ఫ్రీ నంబర్ కు ఫోను చేసి Grievance No చెప్పగలరు.

వహించిన అధికారులపై సమాచార హక్కు చట్టం కమిషనర్ కు దృష్టికి తీసుకువెళ్లి ఈ విషయంపై నిర్లక్ష్యం వహించిన ప్రతి ఒక్క అధికారిపై సమాచార హక్కు చట్ట ప్రకారం క్రమ శిక్షణ చర్యలు తీసుకొనే విధంగా మా యొక్క సంస్థ భవిష్యత్ కార్యాచరణ ఉంటుందని ఆర్టిఐ ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ శ్రీ సత్య సాయి జిల్లా వైస్ ప్రెసిడెంట్ అంజి తెలియజేశారు

# 194 రోజులుగా రిలే నిరాహార దీక్షలు

**ప్రజా జ్యోతి నందికొట్కూరు** శ్రీశైలం ముంపు బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ 194 రోజులుగా రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తున్నామని ముంపు బాధితులు తెలిపారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు ఇచ్చిన జీవో 98 అమలు ప్రక్రియలో భాగంగా తమకు ఉద్యోగాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు.2024లో అధికారంలోకి వచ్చిన వెంటనే శ్రీశైలం ముంపు బాధితులకు ఉద్యోగాలు ఇస్తామని సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్ర సందర్భంగా నందికొట్కూరులో జరిగిన బహిరంగ సభలో హామీ ఇచ్చారని బాధితులు పేర్కొన్నారు. అలాగే 2019 ఎన్నికల సమయంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా ముంపు బాధితులకు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.హామీలు ఇచ్చినప్పటికీ 194 రోజులుగా దీక్షలు చేస్తున్నా తమ సమస్య పరిష్కారం కాలేదని శ్రీశైలం ముంపు



బాధితుడు జయన్న ఆవేదన వ్యక్తం చేశారు. జీవనభృతి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఇప్పటికే 32 మంది ముంపు బాధితులు ఆత్మహత్యలకు పాల్పడి మృతి చెందారని ఆయన పేర్కొన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమకు




న్యాయం చేయాలని కోరుతూ పట్టణంలో భిక్షాటన చేసి వచ్చిన డబ్బుతో దీక్షలు కొనసాగిస్తామని జయన్న కన్నీటిపర్యంతమయ్యారు. దీక్షలో నారాయణ, నాగేంద్ర, నాగరాజు, నాగముని స్వామి, రామకృష్ణ, పవన్, జయన్న తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహారంతోనే ఆరోగ్యకర సమాజం

**బాపట్ల నియోజకవర్గంలో కొనసాగుతున్న పోషణ మాసం అవగాహన కార్యక్రమాలు**

**బాపట్ల సెప్టెంబరు 30 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** చిన్నారుల ఆరోగ్యకర ఎదుగుదలకు పోషకాహారం కీలకమని, తల్లిదండ్రులు పిల్లల ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అంగన్‌వాడీ సిబ్బంది సూచించారు. తొమ్మిదో జాతీయ పోషణ మాసాన్ని పురస్కరించుకుని బాపట్ల నియోజకవర్గంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఇందులో భాగంగా నర్సాయపాలెం సెక్టర్ పరిధిలోని వెదులపల్లి గ్రామంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ కె.శశిదేవి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. అంగన్‌వాడీ సిబ్బంది చిన్నారుల తల్లిదండ్రులతో మాట్లాడి సమతుల్య ఆహారం, పిల్లల ఎదుగుదల, తల్లుల ఆరోగ్య సంరక్షణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు.పిల్లల శారీరక, మానసిక వికాసానికి అవసరమైన పోషకాలు అందేలా రోజువారీ ఆహారంలో వైవిధ్యం ఉండాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పిల్లల ఎదుగుదలను ఎప్పటికప్పుడు గమనిస్తూ పోషకాహార లోపం తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.పోషణ మాసం సందర్భంగా గ్రామస్థులు, తల్లిదండ్రులను భాగస్వాములను చేస్తూ నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సిబ్బంది తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు పి పోలేరమ్మ, ఎం.వి సువర్చల, ఎం వెంకట లక్ష్మి, బి జ్యోతి, పి సుభాషిని, శ్యామల, పద్మావతి, శోభారాణి, పిల్లల తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## పెద్ద కొట్టాల గ్రామాభివృద్ధికి రూ. 67.04 లక్షలు కేటాయింపు: రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్

**జల జీవన్ మిషన్ -- అమరజీవి జలధార పథకం పనులకు ఘనంగా శంకుస్థాపన**

**నంద్యాల నియోజకవర్గంలో రూ. 749.21 లక్షలతో 22 తాగునీటి సరఫరా పనులు చేపడుతున్నట్లు వెల్లడి**

**నంద్యాల :అక్టోబర్ =05:ప్రజా జ్యోతి** గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అన్నారు. నంద్యాల మండలం పెద్ద కొట్టాల గ్రామంలో గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "జల జీవన్ మిషన్ అమరజీవి జలధార" కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ పెద్ద కొట్టాల గ్రామ అభివృద్ధికి ప్రత్యేకంగా రూ. 67.04 లక్షల నిధులు కేటాయించినట్లు తెలిపారు. అలాగే నంద్యాల నియోజకవర్గ వ్యాప్తంగా తాగునీటి ఎద్దడిని శాశ్వతంగా పరిష్కరించేందుకు రూ. 749.21 లక్షల అంచనా వ్యయంతో 22 తాగునీటి సరఫరా పనులను చేపడుతున్నామని వివరించారు. ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, పనులను నాణ్యతా ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్ద కొట్టాల టిడిపి నాయకులు కొప్పుల శివ నాగిరెడ్డి , ఎమ్మార్వో శ్రీవాణి, ఎంపీడీవో సుగుణ శ్రీ , శీలం సుదర్శన్ రెడ్డి, ఎర్రబోతుల వెంకట సుబ్బారెడ్డి, నంద్యాల శివశంకర్ రెడ్డి, కాకనూరు దశరథరామిరెడ్డి, బొండిగ రామారావు, జనసేన పబ్బతి రవి మధుసూదన్ యాదవ్, నాలి రాజేష్ యాదవ్, మండల కన్వీనర్ విశ్వనాథరెడ్డి, అయ్యలూరు త్రిలింగేశ్వర్ రెడ్డి ,స్వామి నాయక్, బుగ్గ రాముడు, గోసుల నాగేశ్వరరావు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## గంజాయి మత్తుకు అలవాటు పడినయువతకు క్రమబద్ధంలో పెట్టే యోచన దిశగా సలహాలు సూచనలు అందించిన పోలీస్ యంత్రాంగం




**కాకినాడ జిల్లా ప్రతిపాడు నియోజకవర్గం ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** శ్రీ కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ జి బిందు మాధవ్ ఐపీఎస్ గారి ఆదేశాలతో పెద్దాపురం సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ శ్రీ ఏ బి జి తిలక్ మరియు ప్రతిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ బి సూర్య అప్పారావు యువత గంజాయి బారిన పడకుండా మత్తుమందుకు బానిస కాకుండా వారికి అవగాహన కల్పించడం కొరకు, మరియు ఎక్కడైనా గంజాయి ఉంటే వారు ఈ కింది నెంబర్లకు తెలియజేసిన యెడల వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి మరియు లోకల్ పోలీస్ స్టేషన్ కి కూడా తెలియపరచవచ్చు శంకవరం మండలంలోని గ్రామాలకు పబ్లిక్ అడ్రస్ సిస్టం ద్వారా ఫ్లెక్స్ బోర్డుల ద్వారా ప్రజలలోకి పంపడమైనది కనుక ప్రతి ప్రతి ఒక్కరూ సమాజం పట్ల వ్యవహరించాలని సూచించారు

## కొణిదెలలో ఘనంగా అంగన్వాడీ ఉత్సవం



**ప్రజా జ్యోతి నందికొట్కూరు** సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 7 వరకు నిర్వహిస్తున్న అంగన్వాడీ ఉత్సవాల్లో భాగంగా కొణిదెల అంగన్వాడీ సెంటర్-4లో సోమవారం అంగన్వాడీ ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 1, 2, 3, 5, 6వ అంగన్వాడీ సెంటర్ల కార్యకర్తలు పాల్గొన్నారు.సేవా సంకల్ప్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ ఉత్సవంలో లబ్ధిదారులు తమ అనుభవాలను పంచుకున్నారు. చిన్నారులకు ఆటలు, పాటలు, చిన్న ప్రదర్శనలు, వినోదాత్మక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ పోషణ, ఆరోగ్యం, మహిళలకు సంబంధించిన వివిధ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను ప్రజలకు వివరించారు.

## నాయీబ్రాహ్మణులకు శుభవార్త..

**ధర్మవరం మీరు వెళ్లవసిన అవసరం లేదు నేనే వెళ్తాను**

నాయీబ్రాహ్మణులు (మంగలి) వృత్తిలో భాగంగా సంగీత కార్యక్రమాల్లో పాల్గొనే కళాకారులకు కడప జిల్లా ముద్దనూరు మండలం ఉప్పలూరు గ్రామానికి చెందిన ఎన్. పవన్‌కుమార్ సేవలు అందిస్తున్నారు. క్లారినెట్, ట్రంపెట్, సెక్సోఫోన్, సుప్రాన్, ఆల్ట్రాన్ తదితర వాయిద్య పరికరాల్లో మరమ్మతులు ఉంటే ఇక ధర్మవరం వెళ్లాల్సిన అవసరం లేదని తెలిపారు. వాయిద్య పరికరాలకు మరమ్మతులు అవసరమైనప్పుడు పవన్‌కుమార్‌ను ఫోన్‌లో సంప్రదిస్తే, పరికరాలను ధర్మవరం తీసుకెళ్లి దగ్గరుండి మరమ్మతులు చేయించి తిరిగి డోర్ డెలివరీ చేస్తున్నట్లు తెలిపారు. దీంతో కళాకారులకు ప్రయాణ ఖర్చులు, సమయం ఆదా అవుతున్నాయని పేర్కొన్నారు.




ఉప్పలూరు గ్రామం నుంచే వాయిద్య పరికరాల మరమ్మతు సేవలు అందుబాటులో ఉండటంతో ముద్దనూరు మండలంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నాయీబ్రాహ్మణ సంగీత కళాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.సంప్రదించాల్సిన ఫోన్ నంబర్: 8309405109 ఎన్. పవన్‌కుమార్ -- ఉప్పలూరు

# పోలవరం నిర్వాసితులకు పూర్తిస్థాయి పరిహారం

**ఆదివాసి పోడు భూములకు పట్టాలు తక్షణమే అందజేయాలి**
**లేకుంటే ఐక్య పోరాటాలతోనే సాధిస్తాం**
**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు.**

**చింతూరు అక్టోబర్ 5(ప్రజాజ్యోతి ప్రతినిధి పూసం రాజు** పోలవరం ప్రాజెక్టు ప్రభావంతో ముంపుకు గురవుతున్న విలీన మండలాల నిర్వాసితులకు ఖచ్చితమైన పునరావాసం ప్యాకేజీ ప్రభుత్వం వెంటనే కల్పించాలని, ఇదే క్రమంలో ఆదివాసీలు పూర్వం నుండి సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు అందజేయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాస్ సోమవారం జరిగిన బైక్ ర్యాలీ చివరి రోజు ఆందోళన కార్యక్రమంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ 2013 భూ సేకరణ చట్టం ప్రకారం ఆదివాసీలకు పోటు భూములకు పట్టాలు ఐదు ఎకరాలకు గాను 10 ఎకరాలు ఇవ్వాల్సి ఉండగా ప్రభుత్వాలు అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని అటవీ హక్కుల చట్టానికి తూట్లు పొడిచి ఆదివాసీలకు తీవ్రని నష్టం చేస్తున్నారని అన్నారు. జీవో నెంబర్ 3 అమలు చేయకుండా డీఎస్సీ ని ప్రకటించవద్దని అధికారంలో రాకముందు కూటమి ప్రభుత్వం జీవో నెంబర్ 3కు ప్రత్యామ్నాయంగా మరో జీవో తెస్తామని చెప్పి రెండున్నర సంవత్సరాలు అవుతున్న కానీ నేటికీ ఆ ఊసే లేదన్నారు.పోలవరం నిర్వాసితులకు కుక్కునూరు, వేలేరుపాడు. చింతూరు డివిజన్లోని నాలుగు మండలాలు సహా ఏడు మండలాలకు చెందిన 1,50,000 మంది నిర్వాసితులకు పునరావాసం విషయంలో ప్రభుత్వం 2022 కాంటూరు లెక్కలు చెబుతూ కాకి లెక్కలుగా మార్చిందని లాడార్ సర్వేతో ప్రజలను మభ్యపెట్టి ముంపు ఉన్నచోట లేనట్లు ముంపు లేని చోట్ల ముంపు ఉన్నట్లు సర్వేలు చేసి పోలవరం నిర్వాసిత ప్రజానీకానికి నిలువునా ముంచిందన్నారు.ముంపు మండలాల ప్రజలు తమ ప్రాంతాలను గ్రామాలను త్యాగం చేసి ప్రభుత్వం చూపిన ప్రదేశాల్లో వెళ్లేందుకు సిద్ధమైనా కానీ వారికి న్యాయమైన హక్కులు కల్పించకుండా ముంపులో ఉన్న గ్రామాలను కూడా మరలా వరదల్లో మునిగే ప్రాంతాల్లోనే కాలనీలు ఆర్ అండ్ ఆర్ నిర్మించడం దుర్మార్గమన్నారు. 1986 లో వచ్చిన వరదలు 2022లో వచ్చిన వరదలు ఈ ప్రాంత ప్రజానీకానికి బాగా గుర్తుండిపోయాయని 2020 రెండు లో పోలవరం వద్ద 37 మీటర్ల నీటిమట్టం ఉన్నప్పుడే 41.15 కాంటూరులో గ్రామాలు మునిగిపోయాయని. ఇక 40 ఒక అడుగులు పోలవరం వద్ద నీటి నిల్వ ఉంటే ఈ ప్రాంతంలో ఊళ్ళకు ఊర్లు మునిగిపోయే ప్రమాదం ఉందన్నారు.ముంపు ప్రజలకు న్యాయమైన పరిహారం పునరావాసం ఇవ్వకుండా ప్రతిసారి మారుతున్న కాంట్రాక్టర్లకు మాత్రం తొమ్మిదిన్నర కోట్లు ఎదురు నిధులు ఇవ్వడం అన్యాయం అన్నారు. పోలవరం ప్రాజెక్టు అంటే ప్రాజెక్టు కాదని ప్రజల పునరావాసమని పునరావాసం పరిహారం తర్వాతే ప్రాజెక్ట్ అని మన మట్టి మనభూమి మన నీరు మన ప్రాథమిక హక్కులని వీటిని హరించే హక్కు ఎవరికీ లేదన్నారు.ప్రజా సమస్యలను డిమాండ్లను ప్రభుత్వం పోలవరం విషయంలో పెడచెవిన పెడితే వెలుగొండలో జరిగిన ఉద్యమ పోరాటమే ఇక్కడ కూడా జరుగుతుందని పునరావాసం ఇవ్వకుండా పోలవరం ఎలా కడతారో తాము నిర్వాసిత ప్రజా ప్రజానీకంతో పోలవరం ప్రారంభోత్సవాన్ని కూడా అడ్డుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు.





**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యమే ఏజెన్సీ గ్రామాల్లో సమస్యలకు నిదర్శనం..**
**లోకనాథం కేంద్ర కమిటీ సభ్యులు..**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం కారణంగానే గ్రామాల్లో త్రాగునీరు విద్యుత్తు పాఠశాలలు రోడ్లు ఆరోగ్య కేంద్రాల వంటివి ఏర్పాటు చేయడంలో విఫలమైనాయని అన్నారు.జల్ జీవన్ మిషన్ పేరుతో సాగునీరు ఇవ్వకపోగా రోడ్లు ఏర్పాటు చేయలేదని స్థానిక ఎమ్మెల్యేను ఈ ప్రాంత ప్రజలు ప్రశ్నించడం జరిగిందని దానికి వారు ముంపులో మునిగిపోయే ప్రాంతాలకు లక్షల కోట్ల రూపాయలు ఎందుకు అని నిర్లక్ష్య సమాధానం ఇవ్వటం విడ్డూరంగా ఉందన్నారు. 2006 అటవీ హక్కుల చట్టం లో భాగంగా ఐదు ఎకరాలు ఉన్న పోడు భూములకు 10 ఎకరాలు ఇవ్వాల్సి ఉండగా వాటి అమలు చేయకుండా కనీసం భూములకు పట్టాలు ఇవ్వకుండా తీరని అన్యాయం ఈ ప్రభుత్వం చేసిందన్నారు. పోలవరం నిర్వాసిత ప్రజానీకానికి ఆర్ అండ్ ఆర్ కమిషన్ కార్యాలయం 130 కిలోమీటర్ల దూరంలో ధవలేశ్వరం లో ఉండటంతో ఈ ప్రాంత ముంపు వాసులు వ్యయ ప్రయాసలు కోర్చి తమ సమస్యను విన్నవించడానికి కూడా వెళ్లేందుకు వీళ్ళు పడటం లేదని దానికి గాను చింతూరులోనే ఆర్ అండ్ ఆర్ కమిషన్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**పోడు భూములు పోలవరం సమస్యలు పరిష్కరించకపోతే మరో మన్యం పోరాటానికి సిద్ధం**
**లోతా రామారావు.. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు.**

పోడు భూములు పోలవరం నిర్వాసిత ప్రజల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించకపోతే మరో మన్యం పోరాటానికి సిద్ధం అవుతామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లోపల ఐటిడిఏ ముందు జరిగిన ఆందోళన కార్యక్రమంలో అన్నారు. చింతూరు డివిజన్ పేరుకు మాత్రమే అని ఎక్కడ చూసినా సమస్యలు తిష్ట వేసినాయని రోడ్లు డ్రైనేజీలు, విద్యుత్తు, అంగన్వాడీ భవనాలు, ఆరోగ్య కేంద్రాలు, సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయని అన్నారు. ఆదివాసి ఏజెన్సీ ప్రాంతాలంటే అధికారులకు ప్రభుత్వానికి అలుసుగా ఉందని అభివృద్ధి కార్యక్రమాలు ప్రశ్నించకుండా ఉంటారని ప్రభుత్వం అపోహలో ఉందని ఇకపై అధికారుల ఆటలు సాగమని సమస్యలతోనే సమగ్ర పోరాటాలు ఉద్యమాలు తో ప్రజలను చైతన్యం చేసి మేలుకొలుపుతామని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ముంపు ప్రాంతంలో ఒకే గ్రామంలో రెండు విధాల ముంపు ప్రదేశాలను ఏర్పాటు చేసి రోడ్డుకి ఇవతల ఒక దశ రోడ్డు అవతల రెండవ దశ అని బుర్ర లేని పనులు చేసి ప్రజలను ఆందోళనకు గురి చేశారన్నారు. భారీ వర్షాలకు డివిజన్లోని గిరిజన పల్లెల్లో రహదారులు కొట్టుకుపోయి ప్రజలు నడిచేందుకు కూడా వీలు లేకుండా నరకం చూస్తున్నారని ప్రభుత్వానికి చిత్తశుద్ధి లోపించింది అన్నారు. ఇప్పటికైనా పాలకులు అధికారులు ప్రజా సమస్యలపై స్పందించకపోతే ప్రజా ఉద్యమాలను లేవనెత్తుతామని ఈ సందర్భంగా హెచ్చరించారు. అనంతరం ఐటిడిఏ పిఓ చిత్తపూడి పడాల్ కు 13 డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. నాలుగు మండలాల్లో ఉన్న అనేక సమస్యలను పిఓ దృష్టికి నాలుగు మండలాల బాధ్యులు ప్రజా లా సమక్షంలో ఒక విన్నవించారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించి తన పరిధిలో ఉన్న వాటిని తక్షణమే పరిష్కరిస్తానని ప్రభుత్వం చేయాల్సిన పనులకు తాను ప్రత్యేకించి వినతిపత్రంలో ఉన్న సమస్యలను పూర్తిగా వివరించి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో ఐటీడీఏ ముందు ఆందోళన వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు. బైక్ ర్యాలీ రథ సారధి .. సీపీఎం కేంద్రకమిటీ సభ్యులు. లోకనాదం.. జిల్లా కార్యదర్శి.. బొప్పెనా కిరణ్. గిరిజన సంగం రాష్ట్ర ఆడుక్షులు లోతరామారావు. జిల్లాకార్యదర్శి వర్గ సభ్యులు. సున్నం రాజులు, మడకం నాగమణి, పల్లపు వెంకట్. పార్టీ సీనియర్ నాయకులు ఎర్రం శెట్టి శ్రీను జిల్లాకమిటీ సభ్యులు సీసం సురేష్.జిల్లాకమిటీ సభ్యులు మండల కార్యవర్గ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎరికిరెడ్డి నాగమణి కుటుంబ సభ్యులను పరామర్శించిన పలువురు నేతలు

--వేలంకలో స్వర్గీయ నాగమణి చిత్రపటానికి నివాళులు..

--జర్నలిస్ట్ సుబ్బు తుమ్మలతో పాటు కుటుంబ సభ్యులకు సానుభూతి..



**కాకినాడ జిల్లా అక్టోబర్ 5 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన స్వర్గీయ ఎరికిరెడ్డి నాగమణి (50) కుటుంబ సభ్యులను వివిధ పార్టీలకు చెందిన నాయకులు, స్థానిక ప్రముఖులు పరామర్శించారు. వేలంకలోని స్వర్గీయ నాగమణి నివాసానికి చేరుకున్న వారు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. నాగమణి అల్లుడు జర్నలిస్ట్ సుబ్బు తుమ్మలను కూడా పరామర్శించి తమ సాను భూతిని తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, అన్నవరం దేవస్థానం పాల కమండలి సభ్యులు పర్వత సురేష్, శంఖవరం మండల టీడీపీ అధ్యక్షులు ఈగల దేవుళ్లు, పోతులూరు మాజీ సర్పంచ్ పంచా ది వీరబాబు, శంఖవరం టిడిపి నాయకులు బుర్రా వాసు, ఈగల త్రిమూర్తులు, యర్రవరం జనసేన నాయకులు గంగిరెడ్ల మణికంఠ, ఆకుల నాని, పెద్దనాపల్లి టీడీపీ నాయకులు బుద్ధ ఈశ్వరరావు, మళ్ళ పర్వతయ్య, బుద్ధ నాగ భూషణం తదితరు లు నాగమణి కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి బాబీ, ధర్మవరం, లింగంపర్తి సొసైటీ చైర్మన్లు దాసం శేషారావు, పెంటకోట మోహన్, జనసేన నాయకులు మాగాపు వీరబాబు, గంగిరెడ్ల మణికంఠ, పలివెల వెంకటేష్, లారా, పడాల నాగేశ్వరరావు తదితరులు నాగమణి చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ ప్రత్తిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లపల్లి కాశీ విశ్వనాథ్, బద్ది భావన్నారాయణ కూడా నాగమణి కుటుంబాన్ని పరామర్శించి నివాళులర్పించారు. అలాగే కాకినాడ జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు రామకుర్తి మూర్తి, ఒమ్మంగి భారతి విద్యాసంస్థల అధినేత సుంకర వీరబాబు, రామకుర్తి నాగ చిన్నికృష్ణ, సుంకర గంగబాబు, పెద్దనాపల్లి టిడిపి నాయకులు సుంకర సత్యనారాయణ, గొల్లపల్లి కృష్ణ (చైర్మన్), ఒమ్మంగి టీడీపీ నాయకులు కొప్పన నాని, ముద్దా బుల్లబ్బాయి, మాదేపల్లి చంద్రబాబు తదిత రులు నాగమణి కుటుంబాన్ని పరామర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సాను భూతి తెలిపారు.అలాగే నాయకులు దోమా ల గంగాధర్, శెట్టి బుజ్జి, దేవర దావీదు, నీలగిరి అప్పోజీ, కిర్లంపూడి మండల బీజేపీ అధ్యక్షులు శరకణం రాజబాబు, ఏలూరు తాజా మాజీ ఎంపీటీసీ దాడిశెట్టి చక్రధర్, వైసీపీ కాకినాడ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ కట్టమూరి కొండబాబు తదితరులు కూడా నాగమణి కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలిపారు.అదే విధంగా కుటుంబ సభ్యు లు అరిపి పోలీస్, అరిపి వెంకటేష్, ఎరికిరెడ్డి నారాయణరావు, ఎరికిరెడ్డి బాబురావు, ఎరికిరెడ్డి శ్రీను ఎరికిరెడ్డి భూషణం, ఎరికిరెడ్డి బాబ్జి,ఎరికిరెడ్డి వీరబాబు, ఎరికిరెడ్డి రమేష్, ఎరికిరెడ్డి గణేష్, ఎరికిరెడ్డి శివ, ఎరికిరెడ్డి ప్రవీణ్, ఎరికిరెడ్డి శ్రీరామ్ తదితరులు నాగమణి చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా ప్రత్తిపాడు మండల జనసేన అధ్యక్షులు రామకుర్తి కామేష్, జనసేన నాయకులు తటవర్తి రవి తదితరులు నాగమణి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ సందర్భంగా పలువురు నివాళు లర్పించి ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## వరద బాధిత విద్యార్థులకు అండగా పేడాడ రామ్మోహన్

**– అల్లెన పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ**



**బూర్జ , ప్రజాజ్యోతి న్యూస్ :**ఇటీవల ఆర్నాబ్ తుఫాన్ ప్రభావంతో ముంపునకు గురైన బూర్జ మండలం అల్లెన గ్రామంలో విద్యార్థులకు జనసేన పార్టీ నాయకుడు, ఆమదాలవలస నియోజకవర్గ ఇంచార్జ్, ఏఎంసీ చైర్మన్ పేడాడ రామ్మోహన్ రావు అండగా నిలిచారు. వరదల సమయంలో గ్రామాన్ని సందర్శించిన ఆయన, అల్లెన ప్రాథమికోన్నత పాఠశాలను పరిశీలించారు. వరద నీటిలో విద్యార్థుల పుస్తకాలు, నోట్‌బుక్స్ తడిసి పాడైపోయిన విషయాన్ని గుర్తించారు. విద్యార్థుల చదువుకు ఎలాంటి ఆటంకం కలగకూడదనే ఉద్దేశంతో పుస్తకాలు కోల్పోయిన ప్రతి విద్యార్థికి నూతన నోట్‌బుక్స్ అందజేస్తానని అప్పట్లో హామీ ఇచ్చారు.ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ సోమవారం పాఠశాలకు చేరుకున్న పేడాడ రామ్మోహన్ రావు, పాఠశాల సిబ్బంది, జనసేన నాయకుల సమక్షంలో విద్యార్థినీ, విద్యార్థులకు నూతన నోట్‌బుక్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విపత్కర పరిస్థితుల్లో విద్యార్థులకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.వరదల కారణంగా విద్యార్థుల చదువుకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన సహాయాన్ని అందించేందుకు తాను ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు.విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేయడంపై పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్థులు పేడాడ రామ్మోహన్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, జనసేన నాయకులు పొగిరి ఆనంద్, తోట అప్పలరాజు, అనుసూరి మన్మధరావు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత, పచ్చదనంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**--కిర్లంపూడిలో బీజేపీ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం**



**కాకినాడ జిల్లా అక్టోబర్ 5 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రత, పచ్చదనం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి కుండల సాయికుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు ఆదేశాల మేరకు సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా జగపతి నగరం పంచాయతీలో సోమవారం స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. కిర్లంపూడి మండల అధ్యక్షుడు శరకణం రాజబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సాయికుమార్ యాదవ్ హాజరై పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు అలల్లు శివరామకృష్ణ, జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షుడు కంటా కాశీ విశ్వనాథం, ప్రధాన కార్యదర్శి కోనేటి శ్రీనివాసరావు, మిరియాల వెంకటేష్, మండల ఓబీసీ అధ్యక్షుడు పెంటకోట సత్యనారాయణ, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు గండే సూర్యారావు, ఉపాధ్యక్షులు పెద్దగాడ లోవరాజు, కొప్పిశెట్టి జగదీష్, కర్రి పురుషోత్తం, అద్దగర్ల శ్రీనివాస్, కోలా కృష్ణ, శరకణం సన్యాసిరావు, కాళ్ల దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ, ఆశా, ఏఎన్ఎంల సేవలు చిరస్మరణీయం



**బేతంచెర్ల:అక్టోబర్5(ప్రజాజ్యోతి)** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించు కుని నెల రోజుల పాటు నిర్వహిస్తున్న సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా సోమవారం సిమెంట్ నగర్ పరిధిలో అంగన్వాడీ ఉత్సవాన్ని నిర్వహించారు. బేతంచెర్ల మండల బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు కుమారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి నంద్యాల జిల్లా కార్యదర్శి నాగమోహన్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా నాగమోహన్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు, చిన్నారుల సంక్షేమం కోసం అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు అందిస్తున్న సేవలు చిరస్మరణీయమని అన్నారు. వారి సేవలను అభినందిస్తూ సత్కరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఐసీడీఎస్ ప్రాజెక్టు ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందిస్తున్నట్లు తెలిపారు.ప్రతి గర్భిణీ, ఆరేళ్లలోపు చిన్నారులు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గాజుల రమేష్, మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు ఉన్నం మనోహర్, జిల్లా యువమోర్చా కార్యదర్శి కావ్య శ్రీ తదితరులు పాల్గొన్నారు

## కర్నూలు జిల్లాలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని జిల్లా కలెక్టర్ ని డిమాండ్ చేసిన బిజెపి కర్నూలు జిల్లా అధ్యక్షులు అక్కమ్మ తోట రామకృష్ణ



**కౌతాళం,అక్టోబర్ 05 ప్రజా జ్యోతి** సోమవారం రోజున భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బిజెపి కర్నూలు జిల్లా అధ్యక్షులు అక్కమ్మ తోట రామకృష్ణ గారు జిల్లా కలెక్టర్ ని కలిసి రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావంతో రాష్ట్ర మొత్తం మీద కరువు ఏర్పడిందని అందువలన కూటమి ప్రభుత్వం గురువారం రోజున రాష్ట్ర మొత్తం మీద కరువు మండలాలను ప్రకటించ డం జరిగింది.ఇందులో ముఖ్యంగా కర్నూలు జిల్లాలోని 12 మండలాలను కరువు మండలా లుగా ప్రకటించకపోవడం చాలా బాధాకరమని ఎందుకంటే కర్నూలు జిల్లా మొత్తం మీద ఎల్ నినో ప్రభావంతో వర్షాలు కురువక రైతులు పంట పొలాలు ఎండిపోయి తీవ్ర నష్టం ఏర్పడిందని తెలిపారు.ఈ కరువు మండలాలు జాబితాలో కర్నూలు జిల్లాలోని 12 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ సోమవారం రోజున జిల్లా కలెక్టర్ కి మెమరండం ఇవ్వడం జరిగిందని బిజెపి కర్నూలు జిల్లా అధ్యక్షులు అక్కమ్మ తోట రామకృష్ణ తెలిపారు.

## ఒమ్మంగిలో ఘనంగా పోషణ మహోత్సవం, అంగన్వాడీ ఉత్సవం

--ఐసీడీఎస్ సీడీపీఓ పద్మావతి ఆదేశాలతో సూపర్‌వైజర్ ఎన్ వరలక్ష్మి ఆధ్వర్యంలో కార్యక్రమం



**కాకినాడ జిల్లా అక్టోబర్ 5 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** మండలంలోని ఒమ్మంగి గ్రామంలో పోషణ మహోత్సవం, అంగన్వాడీ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఐసీడీఎస్ సీడీపీఓ పద్మావతి ఆదేశాల మేరకు సెక్టార్ సూపర్‌వైజర్ ఎన్ వరలక్ష్మి పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందిస్తున్న పోషకాహారం, పౌష్టికాహార ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. చిన్నారుల ఆరోగ్యకర ఎదుగుదలకు, గర్భిణులు, బాలింతల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారాన్ని క్రమం తప్పకుండా వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం గర్భిణులకు సంప్రదాయబద్ధంగా సీమంతాలు నిర్వహించి, పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు అందుతున్న సేవలను వివరించారు. విధుల్లో ఉత్తమ సేవలు అందిస్తున్న అంగన్వాడీ కార్యకర్తలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కొప్పన నాని, రామకుర్తి కామేష్, సుంకర భవాని, రామిశెట్టి మునిసిబు, సత్యం శెట్టి సీతాబాబు, తేజోమూర్తుల ఉషారాణి, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, తల్లులు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## విలేఖరిపై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

-- ఏపీడబ్ల్యూజేఎఫ్




**ఎమ్మిగనూరు, అక్టోబర్ 5 (ప్రజా జ్యోతి):** కోడుమూరులో ఏపీడబ్ల్యూజేఎఫ్ తాలూకా అధ్యక్షుడు, ఎన్టీవీ విలేఖరి రఘుపై అక్టోబర్ 3 రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చేసిన దాడిని ఖండిస్తూ ఎమ్మిగనూరులో ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టు నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులపై దాడులు జరగడం ఆందోళనకరమన్నారు. రఘుపై దాడికి పాల్పడిన వారిని పోలీసులు వెంటనే గుర్తించి అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జర్నలిస్టులకు భద్రత కల్పించేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, అవసరమైన జీఓ విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు రాజేష్, గౌరవ అధ్యక్షుడు దేవేంద్ర మూర్తి, తాలూకా అధ్యక్షుడు షబ్బీర్, ఉపాధ్యక్షులు ఖలీల్, శంకర్, వెంకటేష్, ట్రెజరర్ ఖాదర్ బేగ్, సహకార కార్యదర్శి పులి సునీల్ కుమార్, సభ్యులు పార్థు రాజు, విజయ్, ఉస్మాన్, ప్రసాద్, సురేంద్ర, ఇలియాస్, మురళి, రమేష్, మోష తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

## జి.కొండూరు మండల జడ్పిటిసి కి వైకాపాలో పోటీకి "సై"అంటున్న పందెం కోళ్ళు...!!

**జి.కొండూరు :(అక్టోబర్ 05,,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):** త్వరలో జరగనున్న జడ్పిటిసి ఎన్నికల్లో జి.కొండూరు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో జడ్పిటిసి స్థానానికి పోటీ చేసేటందుకు పలువురు పలువురు నాయకులు "సై" అంటూ సీటు కోసం పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తూ.... పలువురు నాయకులు మమ్మరంగా పలు ప్రయత్నాలు చేస్తున్నారు. గతంలో జి.కొండూరు మండల జడ్పిటిసి స్థానాన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. ఈ మధ్యకాలంలో మండలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కొంత బలహీన పడినప్పటికీ.... పలువురు నాయకులు తారుమారు అయినప్పటికీ.... మండలంలో ఓటు



బ్యాంకు స్థిరంగానే ఉందని చెప్పవచ్చు. ప్రస్తుతం పాలక పార్టీపై కొంత వ్యతిరేకత ఉన్న తరుణంలో.... తెలుగుదేశం పార్టీ....వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీల మధ్య గట్టి పోటీ జరిగే పరిస్థితి లేకపోలేదు....! గత నెల 24వ తేదీ వరకు జి.కొండూరు మండల ఎంపీపీగా వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ బాధ్యతలు నిర్వహించారు. గడిచిన ఐదు సంవత్సరాలలో మండల అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. అలాగే గ్రామ సమస్యల పై తన గళం విప్పి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. అలాగే వైకాపా గ్రామ పార్టీ అధ్యక్షునిగా వేములకొండ విష్ణు అనేక పార్టీ కార్యక్రమాలు.. పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ విధంగా ఇటు గ్రామంలోనూ.... మండలంలోనూ... వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇప్పటికీ సజీవంగా ఉండటానికి "వేములకొండ కుటుంబం "ఎంతో కృషి చేసిందని అనడంలో అతియోశక్తి కాదు. ఈ పరిస్థితుల్లో త్వరలో జరగనున్న మండల జడ్పిటిసి ఎన్నికల్లో జడ్పిటిసిగా పోటీ చేయడానికి వేములకొండ తిరుపతిరావు లేక ఆయన సతీమణి వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ పార్టీ అధిష్టానాన్ని కోరినట్లు ప్రచారం జరుగుతుంది. వేములకొండ తిరుపతిరావు గతంలో ఎంపీపీగా బాధ్యతలు నిర్వహించారు. ఒకవేళ మహిళలకు జడ్పిటిసి కేటాయిస్తే వేములకొండ తిరుపతమ్మ జిల్లా చైర్ పర్సన్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. అందుకే ఆమె పోటీకి సిద్ధపడుతున్నారు. అలాగే పజ్జూరు తిరుపతిరావు జడ్పిటిసి కి అవకాశం ఇస్తే... పోటీకి సిద్ధపడుతున్నారు. ఈ యువనేత మొదటి నుండి పార్టీ బలోపేతం కోసం ఎంతో కృషి చేశారు. విద్యావేత్త అలాగే రాజకీయ అవగాహన కలిగిన నాయకుడు....అలాగే వైకాపాలో మరొక నాయకుడు కందుల ఏసు రాజు... ఈయన మొదటి నుండి వైకాపా బలోపేతం కోసం కృషి చేశారు. అలాగే గతంలో ఎంపీటీసీ గా బాధ్యతలు నిర్వహించారు. అలాగే గతంలో మార్కెట్ మెంబర్ గా పని చేశారు. పార్టీ సీనియర్ నాయకులు పులిపాక థామస్ ముఖ్య అనుచరుడిగా పార్టీలో కొనసాగుతూ వచ్చారు. ఈ ముగ్గురు నాయకులు కాక, పార్టీ అధిష్టానం జడ్పిటిసి కి పోటీ చేయమని ఆదేశిస్తే పోటీ చేయటానికి మరొక ముగ్గురు నాయకులు సిద్ధంగా ఉన్నట్టు ప్రచారం జరుగుతుంది. ఏది ఏమైనా పార్టీ అధిష్టానం ఎవరికీ జడ్పిటిసి టికెట్ ఇస్తుందో.. ?తెలియాలంటే...?ఇంకా కొన్ని రోజులు వేచి చూడాల్సిందే....!!

## గోడి తిప్ప గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఐడి కార్డులు పంపిణీ చేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఆర్టిఐ జోన్ టు అధ్యక్షులు కొల్లు త్రినాధ్ వర్మ మరియు గ్రామ కమిటీ అధ్యక్షులు

**కోనసీమ అంబేద్కర్ జిల్లా అమలాపురం నియోజవర్గం అల్లవరం మండలం గోడితిప్ప గ్రామం ప్రజా జ్యోతి ప్రతినిధి** అమలాపురం నియోజవర్గం జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు అమలాపురం నియోజవర్గ కోఆర్డినేటర్ డాక్టర్ వినిపే శ్రీకాంత్ పిలుపుమేరకు గోడితిప్ప గ్రామపంచాయతీ సంబంధించిన ఐడి కార్డులను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఆర్టిఐ జోన్ టు అధ్యక్షులు త్రినాధ వర్మ మరియు గోడి తిప్ప గ్రామ కమిటీ వైస్ ప్రెసిడెంట్ కొప్పాడి వెర్రి సారధ్యంలో ఐడి కార్డుల పంపకం జరిగింది ఈ సందర్భంగా ఆర్టిఐ జోన్ టు అధ్యక్షులు కొల్లు త్రినాథ్ వర్మ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఏరియాలో పిన్ని పేవిశ్వరూప్ గారి మరియు శ్రీకాంత్ గారి పిలుపుమేరకు రాగల స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేసి ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికుడిగా పనిచేస్తూ గ్రామస్థాయిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని గ్రామ కమిటీ వైస్ ప్రెసిడెంట్ మరియు వివిధ విభాగాల్లో ఐడి కార్డులు పొందిన కార్యకర్తలతో మాట్లాడడం జరిగింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీలకు వారి సంక్షేమానికి వారు అభివృద్ధికి కృషి చేసినటువంటి పార్టీ ఏదైనా ఆంధ్ర రాష్ట్రంలో ఉందంటే అది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ఆయన బీసీ కి చెందిన అగ్నికుల క్షత్రియులు మత్స్యకారుల కు ఆయన ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు మాట్లాడుతూ గ్రామస్థాయిలో కార్యకర్తలు ఎప్పుడు ఎన్నికల్లో వచ్చిన సిద్ధంగా ఉండాలని మనం ప్రతి కార్యకర్త సైనికులుగా పనిచేయాలని పిలుపునిచ్చారు అదేవిధంగా ఈ ఐడి కార్డులు పంపకం ప్రతి కార్యకర్తకు ఒక గుర్తింపును సమాజంలో గౌరవాన్ని అందిస్తుందని అదేవిధంగా కుటుంబానికి ఒక భరోసా కూడా ఇవ్వటం జరిగిందని అది జగన్మోహన్ రెడ్డి గారి యొక్క నాయకత్వంలో ఉన్న గొప్ప లక్షణం అని త్రినాధ వర్మ వివరించారు సంక్షేమ ప్రదాత అయినటువంటి జగన్మోహన్ రెడ్డి గారిని 2029లో ఖచ్చితంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసి జగన్మోహన్ రెడ్డి గారిని ముఖ్యమంత్రి పీఠంపై కూర్చో పెట్టేంత వరకు ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడుగా పని చేయాలని 20 29 లో జరిగే కురుక్షేత్ర సంగ్రామంలో మావిగన్ వర్సెస్ అమరావతి కురుక్షేత్ర సంగ్రామంలో ప్రతి ఒక్క బీసీ కార్యకర్త మరియు ఎస్సీ ఎస్టీ మైనారిటీలు అందరూ కదం తొక్కి ఒక సైని కుడిగా పనిచేసి మన జగన్మోహన్ రెడ్డి గారి నాయకత్వాన్ని మల్లా తీసుకురావాలని మిమ్మల్ని అందరిని ఆశిస్తూ కోరుకుంటున్నాను అదేవిధంగా కూటమి ప్రభుత్వం చేస్తున్నటువంటి అరాచకాలు అక్రమాలు పై మనం కచ్చితంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని గోడి తిప్ప గ్రామ కమిటీ సభ్యులకు కేటి వర్మ పిలుపునిచ్చారు అగ్నికుల క్షత్రియులకు మత్స్యకారులకు వారి సంక్షేమ అభివృద్ధికి మత్స్యకారులకు అనగా అగ్నిగుల క్షత్రియులకు అగ్నికుల క్షత్రియ ఏపీ సంక్షేమ అభివృద్ధి సంఘాన్ని ఏర్పాటు చేసి వారిని రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా బలోపేతం చేయడానికి కృషి చేసిన వ్యక్తి ఎవరైనా ఉన్నారు అంటే అది జగన్మోహన్ రెడ్డి గారు మాత్రమే మత్స్యకారులకు అగ్నికుల క్షత్రియులకు 10 ఫిషింగ్ హార్బర్లను నాలుగు గ్రీన్ ఫీల్డ పోర్టు లను నిర్మించి మత్స్యకారుల ఉపాధిని పెంచడం కోసం ఆయన 3 800 కోట్ల రూపాయలు ప్రభుత్వ నిధులను ఖర్చుపెట్టి ఆయన ప్రతిష్టాత్మకంగా నిర్మించడం జరిగింది. అదేవిధంగా కూటమి ప్రభుత్వము జీవో ఎంఎస్ నెంబర్ 144 ఇచ్చి ఏదో సామాజిక గౌరవం ఇచ్చినట్లుగా సంకల గుద్దుకున్నటువంటి తెలుగుదేశం ప్రభుత్వం ఆనాడు 1927లోనే మన జాతిపిత అయినటువంటి పొన్నమండి లక్ష్మణ స్వామి వర్మ గారు బ్రిటిష్ వాళ్లతో దెబ్బలాడి జీవో ఎంఎస్ నెంబర్ 271ని తీసుకువచ్చి ఆంధ్ర రాష్ట్ర ప్రాంతాల్లో అగ్నికుల క్షత్రియులని అదేవిధంగా తెలంగాణలో అగ్నికుల క్షత్రియులని మద్రాసులో వన్యకుల క్షత్రియులని ప్రభుత్వ నివేదికలలో ప్రభుత్వ సర్కులర్లో ప్రకటించాలని ఆయన దెబ్బలాడి ఆ విధంగా ఆంధ్ర ప్రాంతంలోనూ తెలంగాణ ప్రాంతాల్లోనూ అగ్నికుల క్షత్రియులు గాను మద్రాసులో వండికుల క్షత్రియులు గాను గెజిట్లు తీసుకొచ్చిన వ్యక్తి స్వామి గారు కానీ కూటమి ప్రభుత్వం చేసిన ఈ పనికి స్వాగతిస్తాం కానీ ఇది కేవలం సామాజిక గుర్తింపు మాత్రమే ఈ గుర్తింపు ఆనాడు 1927 లోనే పొనమండ లక్షల స్వామి వర్మ గారు తేవటం జరిగింది కేవలం సామాజిక గుర్తింపు ఇస్తే సరిపోదని అదేవిధంగా ఒక జాతి అభివృద్ధి చెందాలి అంటే ఆర్థికంగా రాజకీయంగా అభివృద్ధి చెందాలని అది జగన్ జగన్ మోహన్ రెడ్డి గారి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో జరిగిందని కుటం ప్రభుత్వం ఏదో లక్ష రూపా యులు ఇచ్చిరాష్ట్రమంతా ప్రతి సంవత్సరం ఆగస్టు 27న పొన్నమండ లక్ష్మణస్వామి వర్మ గారి జయంతి జయంతి వేడుకలు జరపాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది కానీ వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జగన్మోహన్ రెడ్డి రయాంలో 3800 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి అగ్నికుల క్షత్రియులు మత్స్యకారుల అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేసినటువంటి ప్రభుత్వ ఏదైనా ఉందంటే ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో ఒక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి గారు ఏం లోనే అందుచేతను కూటమి ప్రభుత్వం సంకలు గుద్దుకోవటం మానేసి జగన్మోహన్ రెడ్డి గారిలాగా రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చేసే దిశగా ముందుకు అడుగులు వేయాలని కూటం ప్రభుత్వాన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆర్టిఐ జోన్ 2 అధ్యక్షులు కొల్లు త్రినాధ వర్మ డిమాండ్ చేశారు రాష్ట్రంలో ఉన్న పది ఫిషింగ్ హార్బర్లను నాలుగు గ్రీన్ ఫీల్డ్ పోట్లను ప్రైవేటీకరణ చేసే ప్రక్రియ వెంటనే వెనుకకు తీసుకోవాలని తీసుకోకపోయినట్ల యితే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జోన్ టు అధ్యక్షులు కొన్ని త్రినాధ వర్మ కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా గోడు తిప్ప గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు అమలాపురం నియోజ వర్గ కోఆర్డినేటర్ డాక్టర్ వినిపే శ్రీకాంత్ పిలుపుమేరకు గోడితిప్ప గ్రామపంచాయతీ సంబంధించిన ఐడి కార్డులను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఆర్టిఐ జోన్ టు అధ్యక్షులు త్రినాధ వర్మ మరియు గోడితప్ప గ్రామ కమిటీ వైస్ ప్రెసిడెంట్ కొప్పాడి వెర్రి సారధ్యంలో ఐడి కార్డుల పంపకం జరిగింది ఈ సందర్భంగా ఆర్టిఐ జోన్ టు అధ్యక్షులు కొల్లు త్రినాథ్ వర్మ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఏరియాలో పిన్ని పేవిశ్వరూప్ మరియు శ్రీకాంత్ పిలుపుమేరకు రాగల స్థానిక సంస్థల్లో కష్టపడి పనిచేసి ఒక సైనికుడిగా వైయస్సార్ పార్టీలో పనిచేస్తూ గ్రామస్థాయిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని గ్రామ కమిటీ వైస్ ప్రెసిడెంట్ మరియు వివిధ విభాగాల్లో ఐడి కార్డులు పొందిన కార్యకర్తలతో మాట్లాడడం జరిగింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీలకు వారి సంక్షేమానికి వారు అభివృద్ధికి కృషి చేసినటువంటి పార్టీ ఏదైనా ఆంధ్ర రాష్ట్రంలో ఉందంటే అది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ఆయన బీసీ కి చెందిన అగ్నికుల క్షత్రియులు మత్స్యకారుల కు ఆయన ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు మాట్లాడుతూ గ్రామస్థాయిలో కార్యకర్తలు ఎప్పుడు ఎన్నికల్లో వచ్చిన సిద్ధంగా ఉండాలని మనం ప్రతి కార్యకర్త సైనికులుగా పనిచేయాలని పిలుపునిచ్చారు అదేవిధంగా ఈ ఐడి కార్డులు పంపకం ప్రతి కార్యకర్తకు ఒక గుర్తింపును సమాజంలో గౌరవాన్ని అందిస్తుందని అదేవిధంగా కుటుంబానికి ఒక భరోసా కూడా ఇవ్వటం జరిగిందని అది జగన్మోహన్ రెడ్డి గారి యొక్క నాయకత్వంలో ఉన్న గొప్ప లక్షణం అని త్రినాధ వర్మ వివరించారు సంక్షేమ ప్రదాత అయినటువంటి జగన్మోహన్ రెడ్డి ని 2029లో ఖచ్చితంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసి జగన్మోహన్ రెడ్డి గారిని ముఖ్యమంత్రి పీఠంపై కూర్చో పెట్టేంత వరకు ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడుగా పని చేయాలని 20 29 లో జరిగే కురుక్షేత్ర సంగ్రామంలో మావిగన్ వర్సెస్ అమరావతి కురుక్షేత్ర సంగ్రామంలో ప్రతి ఒక్క బీసీ కార్యకర్త మరియు ఎస్సీ ఎస్టీ మైనారిటీలు అందరూ కదం తొక్కి ఒక సైన్యకుడిగా పనిచేసి మన జగన్మోహన్ రెడ్డి



గారి నాయకత్వాన్ని మల్లా తీసుకురావాలని మిమ్మల్ని అందరిని ఆశిస్తూ కోరుకుంటున్నాను అదేవిధంగా కూటమి ప్రభుత్వం చేస్తున్నటువంటి అరాచకాలు అక్రమాలు పై మనం కచ్చితంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని గోడి తిప్ప గ్రామ కమిటీ సభ్యులకు కేటి వర్మ పిలుపునిచ్చారు అగ్నికుల క్షత్రియులకు మత్స్యకారులకు వారి సంక్షేమ అభివృద్ధికి మత్స్యకారులకు అనగా అగ్నిగుల క్షత్రియులకు అగ్నికుల క్షత్రియ ఏపీ సంక్షేమ అభివృద్ధి సంఘాన్ని ఏర్పాటు చేసి వారిని రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా బలోపేతం చేయడానికి కృషి చేసిన వ్యక్తి ఎవరైనా ఉన్నారు అంటే అది జగన్మోహన్ రెడ్డి మాత్రమే మత్స్యకారులకు అగ్నికుల క్షత్రియులకు 10 ఫిషింగ్ హార్బర్లను నాలుగు గ్రీన్ ఫీల్డ పోర్టు లను నిర్మించి మత్స్యకారుల ఉపాధిని పెంచడం కోసం ఆయన 3 800 కోట్ల రూపాయలు ప్రభుత్వ నిధులను ఖర్చుపెట్టి ఆయన ప్రతిష్టాత్మకంగా నిర్మించడం జరిగింది. అదేవిధంగా కూటమి ప్రభుత్వము జీవో ఎంఎస్ నెంబర్ 144 ఇచ్చి ఏదో సామాజిక గౌరవం ఇచ్చినట్లుగా సంకల గుద్దుకున్నటువంటి తెలుగుదేశం ప్రభుత్వం ఆనాడు 1927లోనే మన జాతిపిత అయినటువంటి పొన్నమండి లక్ష్మణ స్వామి వర్మ బ్రిటిష్ వాళ్లతో దెబ్బలాడి జీవో ఎంఎస్ నెంబర్ 271ని తీసుకువచ్చి ఆంధ్ర రాష్ట్ర ప్రాంతాల్లో అగ్నికుల క్షత్రియులని అదేవిధంగా తెలంగాణలో అగ్నికుల క్షత్రియులని మద్రాసులో వన్యకుల క్షత్రియులని ప్రభుత్వ నివేదికలలో ప్రభుత్వ సర్కులర్లో ప్రకటించాలని ఆయన దెబ్బలాడి ఆ విధంగా ఆంధ్ర ప్రాంతంలోనూ తెలంగాణ ప్రాంతాల్లోనూ అగ్నికుల క్షత్రియులు గాను మద్రాసులో వండికుల క్షత్రియులు గాను గెజిట్లు తీసుకొచ్చిన వ్యక్తి స్వామి గారు కానీ కూటమి ప్రభుత్వం చేసిన ఈ పనికి స్వాగతిస్తాం కానీ ఇది కేవలం సామాజిక గుర్తింపు మాత్రమే ఈ గుర్తింపు ఆనాడు 1927 లోనే పొనమండ లక్షల స్వామి వర్మ తేవటం జరిగింది కేవలం సామాజిక గుర్తింపు ఇస్తే సరిపోదని అదేవిధంగా ఒక జాతి అభివృద్ధి చెందాలి అంటే ఆర్థికంగా రాజకీయంగా అభివృద్ధి చెందాలని అది జగన్ జగన్ మోహన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో జరిగిందని కుటం ప్రభుత్వం ఏదో లక్ష రూపా యులు ఇచ్చిరాష్ట్రమంతా ప్రతి సంవత్సరం ఆగస్టు 27న పొన్నమండ లక్ష్మణస్వామి వర్మ గారి జయంతి జయంతి వేడుకలు జరపాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది కానీ వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జగన్మోహన్ రెడ్డి రయాంలో 3800 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి అగ్నికుల క్షత్రియులు మత్స్యకారుల అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేసినటువంటి ప్రభుత్వ ఏదైనా ఉందంటే ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో ఒక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి హయంలోనే జరిగింది అందుచేతను కూటమి ప్రభుత్వం సంకలు గుద్దుకోవటం మానేసి జగన్మోహన్ రెడ్డి గారిలాగా రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చేసే దిశగా ముందుకు అడుగులు వేయాలని కూటం ప్రభుత్వాన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆర్టిఐ జోన్ 2 అధ్యక్షులు కొల్లు త్రినాధ వర్మ డిమాండ్ చేశారు రాష్ట్రంలో ఉన్న పది ఫిషింగ్ హార్బర్లను నాలుగు గ్రీన్ ఫీల్డ్ పోట్లను ప్రైవేటీకరణ చేసే ప్రక్రియ వెంటనే వెనుకకు తీసుకోవాలని తీసుకోకపోయినట్లయితే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జోన్ టు అధ్యక్షులు కొల్లు త్రినాధ వర్మ కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా గోడు తిప్ప గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## జల్ జీవన్ మిషన్‌తో ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బీరం సుబ్బారెడ్డి**

**కడప అక్టోబర్ 05 ప్రజా జ్యోతి** జల్ జీవన్ మిషన్ 2.0 -- 'అమరజీవి జల ధార' పైలాన్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రొద్దుటూరు నియోజకవర్గానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని హెలిప్యాడ్ వద్ద బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బీరం సుబ్బారెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ



కేంద్ర ప్రభుత్వం ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో అమలు చేస్తున్న జల్ జీవన్ మిషన్ రాష్ట్రానికి ఎంతో ప్రాధాన్యత కలిగిన కార్యక్రమమని అన్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలోని ఎన్డీయే ప్రభుత్వం సుమారు రూ.4,500 కోట్ల విలువైన పనులను పూర్తి చేసిందని తెలిపారు. ముఖ్యంగా రాయలసీమలోని గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. అలాగే 'అమరజీవి జలధార' ప్రాజెక్టుల శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రూ.30,156 కోట్ల విలువైన తాగునీటి పనులకు శంకుస్థాపన చేయడం రాష్ట్ర చరిత్రలో సువర్ణ అధ్యాయంగా నిలుస్తుందని బీరం సుబ్బారెడ్డి అన్నారు. రాయలసీమ ప్రజల తరఫున ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి. పవన్ కళ్యాణ్ కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## సమయానికి ఆర్టీసీ బస్సులు రాకపోవడంతో ఉరుకుంద బస్టాండ్ వద్ద విద్యార్థులు ఆందోళనకు దిగి ధర్నా చేపట్టారు.



**కౌతాళం,అక్టోబర్ 05 ప్రజా జ్యోతి** కౌతాళం మండల పరిధిలోని ఉరుకుంద గ్రామంలో సోమవారం రోజున విద్యార్థులకు పాఠశాల,కళాశాల సమయంలో సమయంలో సర్వీసులు నడపాలని డిమాండ్ చేశారు. పాఠశాల, కళాశాలలకు వెళ్లే సమయంలో బస్సు లు రావడం లేదంటూ విద్యార్థులు ఆందోళనకు దిగారు. సోమవారం ఉరుకుంద బస్టాండ్ వద్ద ధర్నా చేపట్టారు. సమయానుకూలంగా సర్వీసులు నడపాలని డిమాండ్ చేశారు. సమయంలో బస్సులు నడపాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ గతంలో మాదిరిగానే బస్సులు నడపాలన్నారు. కొన్ని రోజుల నుంచి సకాలంలో బస్సులు రాకపోవడం,పలు సర్వీస్‌ను తగ్గించడంతో తీవ్ర అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయం బస్సులు లేక కళాశాలకు గంట ఆలస్యంగా వెళ్లాల్సి వస్తోందన్నారు. సాయంత్రం అటు నుంచి సర్వీసులు లేక అవస్థలు పడుతున్నట్లు చెప్పారు. ఇంటికి వచ్చే సరికి రాత్రి 7 నుంచి 8గంటలు అలాగే ఉదయం పాఠశాలకు మరియు కళాశాలలకు లేట్ అవుతుందని వారు తెలిపారు.

# కామవరం గ్రామంలో బాల్య వివాహాలు నిషేధ చట్టంపై అవగాహన సదస్సు





**కౌతాళం,అక్టోబర్ 05 ప్రజా జ్యోతి** కౌతాళం మండల పరిధిలోనే కామవరం గ్రామంలో సోమవారం రోజున అంగన్వాడి కేంద్రంలో బాల్య వివాహ నిషేధ చట్టంపై అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా కోనేరు ఎన్జీవో ఏరియా కోఆర్డినేటర్ ఈరన్న బాల్యవివాహాలు చేయడం చట్టరీత్యా నేరం అలాగే 18 సంవత్సరాలు నిండని అమ్మాయిలకు మరియు 21 సంవత్సరాలు నిండని అబ్బాయిలకి వివాహం చేయరాదు అన్నారు.ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగితే 1098 నంబర్ కి సమాచారం ఇవ్వవలసిందిగా కోరారు.అలాగే చిన్నపిల్లలను బాల కార్మికులుగా మార్చకూడదు.బాల కార్మిక వ్యవస్థ వల్ల పిల్లల యొక్క విద్య మరియు జీవితం నాశనం అవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా చైల్డ్ లైన్ సూపర్వైజర్ ఈశ్వరి,మహిళా పోలీస్ భాగ్యలక్ష్మి, సచివాలయ సిబ్బంది బంగారయ్య,గ్రామ నాయకులు మరి స్వామి,అంగన్వాడి టీచర్ విజయలక్ష్మి, వనిత,రాధమ్మ, చిన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులకు ఏ విధంగా నష్టపరిహారం చెల్లిస్తారో కూటమి ప్రభుత్వం తెలపాలి.

=- వైఎస్సార్సీపీ రైతు విభాగం గుంతకల్లు నియోజకవర్గం అధ్యక్షులు బాబు రావు యాదవ్ డిమాండ్.



**గుంతకల్లు అక్టోబర్ 5 (ప్రజా జ్యోతి):** రాష్ట్రంలో పంట నష్టపోయిన రైతులకు ఏ విధంగా నష్టపరిహారం చెల్లిస్తారో కూటమి ప్రభుత్వం తెలుపాలని వైఎస్సార్సీపీ రైతు విభాగం గుంతకల్లు నియోజకవర్గం అధ్యక్షులు బాబు రావు యాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం గుంతకల్లు పట్టణంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం నాయకులు మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రామారెడ్డి క్యాంప్ కార్యాలయంలో నిర్వహిం చారు. ఈ సందర్భంగా వైస్సార్సీపీ రైతు విభాగం నియోజకవర్గం అధ్యక్షులు బాబు రావు యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో సకాలంలో వర్షాలు లేకపోవడంతో పంటలు పండక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంటల సాగు కోసం రైతులు పెట్టిన పెట్టుబడులు సైతం తిరిగి రాక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని కరువు మండలాలుగా ప్రకటించిన విషయం తెలిసిందేనని, అయితే కరువు మండలాల ప్రకటనతోనే రైతులకు ఎలాంటి ప్రయోజనం ఉండదని అన్నారు. రైతులకు నిధులు విడుదల చేసి,నష్టపరిహారం అందించి నప్పుడే కరువు మండలాల ప్రకటనకు అర్థం ఉంటుంద ని పేర్కొన్నారు. పంటలు నష్టపోయిన రైతులకు ఏ విధంగా నష్టపరిహారం అందిస్తారో కూటమి ప్రభుత్వం వెంటనే స్పష్టత ఇవ్వాలని వైఎస్సార్సీపీ రైతు విభాగం గుంతకల్లు నియోజకవర్గం అధ్యక్షులు బాబు రావు యాదవ్ డిమాండ్ చేశారు. 2014 నుంచి 2019 వరకు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కూడా ఇదే విధంగా కరువు మండలా లను ప్రకటించి రైతులకు తగిన సహాయం అందించ కుండా మోసం చేశారని ఆయన విమర్శించారు. ఇప్పుడు కూడా అదే విధానాన్ని కొనసాగిస్తూ రైతులను మోసం చేసేందు కు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపిం చారు. కరువు మండలాల ప్రకటనను కేవలం కాగితా లకే పరిమితం చేయకుండా, పంటలు నష్టపోయిన ప్రతి రైతును గుర్తించి తక్షణమే ఆర్థిక సహాయం అందించా లని డిమాండ్ చేశారు. పంట నష్టపోయిన రైతుల కు ఏ పథకం కింద నష్టపరి హారం అందిస్తారు? ఎంత మేరకు పరిహారం చెల్లిస్తా రు.? ఎప్పుడు నిధులు విడుదల చేస్తారు.? అనే విషయాలపై కూటమి ప్రభుత్వం వెంటనే స్పష్ట మైన ప్రకటన చేయాలని కోరారు.రైతులు అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేశారని, ప్రకృతి వైపరీత్యాలు, వర్షా భావ పరిస్థితుల కారణంగా పంటలు నష్టపోయినప్పు డు ప్రభుత్వం రైతులకు అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. కేవలం కరువు మండలాల ప్రకటనలు,హామీలతో రైతు ల సమస్యలు పరిష్కారం కావని, నష్టపరిహారం నిధులు విడుదల చేసి రైతుల ఖాతాల్లో జమ చేసినప్పుడే ప్రభుత్వ చిత్తశుద్ధి నిరూపితమవు తుందని అన్నారు. రైతుల పంట నష్టాన్ని క్షేత్రస్థాయిలో సమగ్రంగా అంచనా వేసి, అర్హులైన ప్రతి రైతుకు న్యాయం జరిగేలా తక్షణమే నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వైఎస్సార్సీపీ బీసీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు రంగనాయ కులు, మాజీ ఎంపీటీసీ నాగప్ప, రైతు విభాగం పట్టణ, మండల అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,పట్టణ ఉపాధక్షులు మునయ్య,బోయ సుధాకర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వార్డులో ఘన స్వాగతం.. ప్రజా సమస్యలపై ఎర్రకోట ఆరా

**ఎమ్మిగనూరు,అక్టోబర్ 05 (ప్రజా జ్యోతి):** ఎమ్మిగనూరు పట్టణంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'నమస్తేఎమ్మిగనూరు--ప్రజా సమస్యలపై పోరుబాట' కార్యక్రమం 16వ రోజు కొత్త 4వ వార్డు (పాత 9వ వార్డు)లో కొనసాగింది. నియోజకవర్గ ఇన్చార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డికి వార్డు నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికి శాలువాలు, పూలమాలలతో సత్కరించారు.అనంతరం రాజీవ్ రెడ్డి వార్డులో పర్యటిస్తూ ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా రోడ్లు, డ్రైనేజీ, మౌలిక వసతుల సమస్యలను ప్రజలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సుమారు రెండు నెలల క్రితం ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి వార్డులో పర్యటించి సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చినా ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో వాలంటీర్ వ్యవస్థ ద్వారా సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలు ఇంటి వద్దకే అందేవని పలువురు గుర్తు చేశారు. ప్రస్తుతం తమ సమస్యలను పట్టించుకునే నాయకత్వం అవసరమని రాజీవ్ రెడ్డికి తెలిపారు.ప్రజలు వెల్లడించిన



సమస్యలను పరిష్కరించేందుకు అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రజల పక్షాన పోరాడుతామని రాజీవ్ రెడ్డి హామీ ఇచ్చారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో వైఎస్సార్సీపీ అభ్యర్థిని గెలిపిస్తే వార్డు అభివృద్ధికి ప్రజలతో కలిసి కృషి చేస్తామని తెలిపారు. 2029లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తిరిగి ముఖ్యమంత్రి అవుతారని, పార్టీ అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలను మరింత సమర్థవంతంగా కొనసాగిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జ్లు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ విభాగాల నాయకులు, అభిమానులు, వార్డు ప్రజలు పాల్గొన్న

## వల్లూరు వైసీపీ సీనియర్ నాయకులు మరేగౌడును పరామర్శించిన ఎమ్మెల్యే





వై.బాలనాగిరెడ్డి

అధైర్య పడొద్దు ధైర్యంగా ఉండు అని భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే

**కౌతాళం,అక్టోబర్ 05 ప్రజా జ్యోతి** కౌతాళం మండలం వల్లూరు గ్రామంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడైన మరేగౌడ్ పరామర్శించిన ఎమ్మెల్యే వై.బాలనాగి రెడ్డి.ఈ కార్యక్రమంలో కౌతాళం వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లాద ఆచారి,పిఏ వెంకటరామరెడ్డి,వైస్ ఎంపీ బుజ్జి స్వామి, కౌతాళం మాజీ సర్పంచ్ పాల్ దినకర్,మాజీ ఉపసర్పంచ్ సక్రి తిక్కయ్య,వడ్డే రాము, డింగి రామకృష్ణ, సమద్,వడ్డే.చిన్న ఉసేని,వడ్డే అంజి,సక్రి శ్రీరామ్,ఎంపీటీసీ మరియు వల్లూరు గ్రామ నాయకులు సర్పంచులు వార్డ్ మెంబర్లు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించిన ఏపీటీఎఫ్



.ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం

**తాళ్లపూడి, అక్టోబర్ 5, ప్రజాజ్యోతి న్యూస్** అక్టోబరు 5 అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని తాళ్లపూడి ఏపీటీఎఫ్ యూనిట్ ఘనంగా నిర్వహించి జిల్లా మరియు నియోజకవర్గ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించినట్లు మండల ప్రధాన కార్యదర్శి మల్లిపూడి శోభన్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా మండల పరిషత్ బేసిక్ పాఠశాల పైడిమెట్ట నందు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా అధ్యక్షులు డి డి రావు మాట్లాడుతూ అంతర్జాతీయ ఉపాధ్యాయ ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహిస్తున్న తాళ్లపూడి ఏపీటీఎఫ్ యూనిట్ ను అభినందించారు. సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎనలేని బాధ్యత కలిగినదని ఆ వృత్తిలో చేరడం పూర్వజన్మ సుకృతమని అన్నారు. సమాజం లో ఉత్తమ పౌరులను తయారు చేయడంలో ఉపాధ్యాయులకు న్న అవకాశాలు మరెవ్వరికీ ఉండవని అటువంటి ఉపాధ్యాయ వరిటీని5 చేపట్టిన ఉపాధ్యాయులందరూ ధన్య జీవులన్నారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు ఈ దేశానికి సమాజానికి మార్గదర్శకులు అన్నారు. అవార్డు పొందిన ప్రతీవారు మరింత బాధ్యతతో పిల్లలను తీర్చిదిద్ది మరిన్ని అవార్డులు పొందుతారని ఆశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు కొయ్య ప్రసాదరావు, కస్సే భరత్ రాజు, గొంతి సతీష్, జె డి సునీత మరియు నియోజకవర్గ ఉత్తమ ఉపాధ్యాయులు రాజారత్నం, మూర్తి, రేవతి, కొలచన ప్రసాద్, పద్మశ్రీమణి తదితరులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల యూనిట్ సభ్యులు విజయ కుమార్ రాజు, జి కృష్ణ ,వసంత ప్రసాద్, చిట్టిరాజు ఉన్నారు

## తాళ్లపూడి మండల ఎలక్ట్రీషియన్ల నూతన కార్యవర్గం ఎన్నిక



**తాళ్లపూడి, అక్టోబర్ 5, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలంలో గత 15 సంవత్సరాలుగా ఎలక్ట్రికల్ వృత్తిలో ఉన్నవారంతా ఒకే కుటుంబంలా ఏర్పడి యూనియన్గా ఏర్పాటు చేసుకుని ప్రతి నెలా సమావేశాలు నిర్వహిస్తూ సభ్యులకు వృత్తిపరంగా ఎదురయ్యే ఇబ్బందుల్లో అండగా నిలుస్తున్నారు. ఈ క్రమంలో తాళ్లపూడి మండల ఎలక్ట్రీషియన్ల యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. నూతన కార్యవర్గంలో గౌరవ అధ్యక్షులుగా వై. రాజు, అధ్యక్షులుగా బొట్టా భాస్కర్ రావు, ఉపాధ్యక్షులుగా గోళ్ల సురేష్, కార్యదర్శిగా ముప్పిడి రవికుమార్, జాయింట్ కార్యదర్శిగా వేదుల రాజు, కోశాధికారిగా సీలాబోయిన శ్రీను, సభ్యులుగా గౌరీ నాయుడు, కొడమంచిలి సోమరాజు, నూతంగి ప్రసాద్, ఎస్.ఎస్.వి. ప్రసాద్, నాగేంద్రలను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకి యూనియన్ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు

## డిజిటల్ భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలి

ఉపాధ్యాయుడు సయ్యద్ ఫయాజ్



**తాళ్లపూడి, అక్టోబర్ 5,ప్రజాజ్యోతి న్యూస్** డిజిటల్ యుగంలో ఉపాధ్యాయుల బాధ్యత పెరిగిందని విద్యార్థులకు కేవలం పాఠ్యపుస్తకాలే కాకుండా డిజిటల్ భద్రత, నైతిక విలువలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఉపాధ్యాయుడు సయ్యద్ ఫయాజ్ అన్నారు. సాంకేతికత పెరుగుతున్న కొద్దీ సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాలు, నకిలీ కాల్స్, ఫిషింగ్, డీప్ఫేక్ వీడియోలు వంటి కొత్త తరహా నేరాలు పెరుగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. చదువుకున్నవారు, వృద్ధులు సైతం మోసపోతున్న నేపథ్యంలో విద్యార్థులకు ఏ లింక్లు ఓపెన్ చేయకూడదు, ఓటీపీలు, వ్యక్తిగత వివరాలు ఎందుకు పంచుకోకూడదు వంటి అంశాలపై పాఠశాల స్థాయి నుండే అవగాహన కల్పించాలన్నారు నైతిక విలువలు, మానవత్వం, క్రమశిక్షణ, పరస్పర గౌరవం వంటివి కేవలం ఉపన్యాసాలతో సరిపోవని ఉపాధ్యాయుడు తన ప్రవర్తన ద్వారా ఆదర్శంగా నిలవాలన్నారు. తల్లిదండ్రులు పిల్లలతో సమయం గడపడం వారి సమస్యలను ఓపికగా వినడం ద్వారా కుటుంబ, మానవ సంబంధాలు బలపడతాయన్నారు.పాఠశాలలు సైబర్ భద్రత, సామాజిక మాధ్యమాల బాధ్యతాయుత వినియోగంపై అవగాహన కేంద్రాలుగా మారాలని కృత్రిమ మేధ యుగంలో మనిషి మరింత బాధ్యతగా ఉండాలని ఆ బాధ్యతగల పౌరులను తీర్చిదిద్దే పునాది తరగతి గది నుంచే పడుతుందని ఆయన పేర్కొన్నారు

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ స్పీకర్ తమ్మినేని



**గార , ప్రజాజ్యోతి న్యూస్:**శ్రీకాకుళం పార్లమెంటరీ పరిధి గార మండలం బురవల్లి గ్రామంలో శనివారం ఆత్మీయ పరామర్శలో మాజీ స్పీకర్ , వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు, శ్రీకాకుళం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ సమన్వయకర్త తమ్మినేని సీతారాం పాల్గొన్నారు. గార మండలం బురవల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మల్ల సరస్వతమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకుని తన ప్రగాఢ సానుభూతిని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు మార్పు పృథ్వీ, మాజీ సర్పంచులు మల్ల నారాయణమూర్తి ,మల్ల నరసింహమూర్తి,నాయకులు మార్పు దుర్గ ప్రసాద్, మల్ల నర్సినాయుడు, మల్ల చిట్టిబాబు ,మల్ల మాధవ నాయుడు ,అరవల రామకృష్ణ (ఎంపీటీసీ),మల్ల తిరుపతిరావు, ఆరంగి జగన్నాథరావు ,బడ్డ విలాసమూర్తి ,మల్ల సురేష్ ,మల్ల అప్పనరసయ్య, పెద్దనేయిని రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## వర్షాలు సమృద్ధిగా కురవాలి వరణ యాగం - గురుజల లో అక్టోబర్ 6 న వరుణ యాగం




**నందవరం, అక్టోబర్ 5 (ప్రజా జ్యోతి ):**సమృద్ధిగా వర్షాలు కురిసి గ్రామాలు సుభిక్షంగా ఉండాలని, రైతాంగం పాడిపంటలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ నందవరం మండలం గురుజాల గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో అక్టోబర్ 6న వరుణ యాగం, వరుణ జపం నిర్వహించనున్నారు.దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఉదయం 8:30 గంటల నుంచి 11:30 గంటల వరకు వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య యాగాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమానికి ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వరరెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

# సురక్షితమైన మంచినీరు అందించడమే ముఖ్య ఉద్దేశం:





**ఎమ్మెల్యే నల్లమిల్లి**

**ఉమ్మడి తూ గో :** రాష్ట్ర ప్రజానీకానికి సురక్షితమై_న మంచినీరు అందించాలనేది కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ముఖ్య ఉద్దేశమని ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజలందరికీ సురక్షితమైన మంచినీరు ఇవ్వాలనే సంకల్పంతో జలజీవన్ మిషన్ పథకాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టడం జరిగిందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం బిక్కవోలులో జల జీవన మిషన్ పథకానికి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, అనపర్తి నియోజకవర్గం ఇంచార్జ్ నల్లమిల్లి మనోజ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి హయాంలో ఆ పథకాన్ని పూర్తిస్థాయిలో రాష్ట్రంలో వినియోగించు కోలేకపోవడం దురదృష్టకరమని అన్నారు. ముఖ్యంగా నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రూ. 30 వేల కోట్లు జలజీవన్ మిషన్ కింద మంచినీటి పథకాలకి నిధులు ఇవ్వడం జరిగిందని ఎమ్మెల్యే చెప్పారు. ఇప్పటివరకు కార్యక్రమం కింద అనపర్తి నియోజకవర్గంలో 33 వర్కులు ప్రోగ్రెస్ లో ఉన్నాయో వాటికి 58.25 కోట్లు ఖర్చు పెట్టడం జరుగుతుందని తెలిపారు. కొత్తగా మంజూరైన మరో 25 పనులకు 17.35 కోట్లు కలిపి 75.6 కోట్లు జలజీవన మిషన్ కింద అనపర్తి నియోజకవర్గంలో మంజూరు చేసుకోవడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా అవసరమైన రంగంపేట మండలానికి సంబంధించి ఒకింత నిరాశకు గురి కావడం జరిగిందని ఆ విషయంపై ఇటీవల కాలంలో మంత్రి, కమిషనర్ తో మాట్లాడటం జరిగిందని అన్నారు. తొందర్లోనే రంగంపేట మండలానికి కూడా పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఇప్పుడు కొత్తగా దాదాపు 42 కోట్లకు ప్రపోజల్స్ పంపించామని అది కాకుండా గ్రిడ్ లో కూడా రంగంపేట మండలానికి తాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ సందర్భంగా రంగంపేట మండలానికి త్రాగు,సాగునీరు అందించడం కోసం ప్రత్యేకంగా కృషి చేస్తున్న జిల్లా కలెక్టర్ కు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు,కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బి.సి గురుకులాల సిబ్బంది కి వేతనాలు చెల్లించాలి







**జీతాలు చెల్లించని కాంట్రక్టర్ పై చర్యలు తీసుకోవాలి లిసి ఐ టి యు.**

**భద్రాది కొత్తగూడెం :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 28 బిసి గురుకుల విద్యాసంస్థల్లో పనిచేస్తున్న వంట సిబ్బంది వాచ్మెన్లు శానిటేషన్ సిబ్బంది యొక్క మూడు నెలల వేతన బకాయిలు వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. 2026 మార్చి ఏప్రిల్ నెలల జీతం డబ్బులు కార్మికులకు చెల్లించకుండా తన సంతానికి వినియోగించుకున్న సంబంధిత కాంట్రాక్టర్ పైన చర్యలు తీసుకోవాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి మాట్లాడుతూ కార్మికుల తోటి పనులు చేయించుకుని వేతనాల డబ్బులను కాంట్రాక్టర్ వాడుకోవడం చట్ట వ్యతిరేకమని ఈ విషయంపై కాంట్రాక్టర్ పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు ఒక వర్కర్ కి సంవత్సర కాలంగా వేతనం చెల్లించకుండా జీతం డబ్బులను కాంట్రాక్టర్ వాడుకొని అడిగితే నీ డబ్బులు నేను వాడుకున్న నా దగ్గర ఉన్నప్పుడు ఇస్తాను నీకు చేతనైంది చేసుకో అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లిన పరిష్కారం కావడం లేదని సిఐటియు పేర్కొన్నది కార్మికుల జీతాలు డబ్బులను సంతానికి వాడుకొని కార్మికులను పస్తులు ఉంచుతుంటే సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోకపోవడం సరైనది కాదని సిఐటియు పేర్కొన్నది ఇప్పటికైనా సంబంధిత కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి డిమాండ్ చేశారు ఈ విషయంపై స్పందించిన జాయింట్ కలెక్టర్ బిసి గురుకుల విద్యాసంస్థల జిల్లా సమన్వయ అధికారిని పిలిచి సమస్యను తక్షణ పరిష్కరించాలని ఆదేశించారు కాంట్రాక్టర్ల డిపాజిట్ లో డబ్బులు ప్రిన్సిపల్స్ ఆధీనంలో ఉన్నాయని వాటిలో నుంచి వేతనాలు చెల్లించే విధంగా తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు సమస్యల పరిష్కారం చేయకపోతే పూర్తిగా వంటలు బంద్ చేస్తామని సిఐటియు నేతలు పేర్కొన్నారు కాంట్రాక్టర్ నుండి కాకుండా బీసీ బీసీ గురుకుల విద్యాసంస్థల సొసైటీ నుండి నేరుగా కార్మికుల వేతనాలు చెల్లించాలని ప్రతి నెల మొదటి వారంలో వేతనాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సిఐటియు డిమాండ్ చేస్తుంది. అధికారులు కలిసి వినతి పత్రం అందజేసిన వారిలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డా రవికుమార్ సహాయ కార్యదర్శి కే సత్య కార్మికులు సుశీల సురేష్ ఉషారాణి సుమ పి కుసుమ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో అగ్నిమాపక భద్రత తప్పనిసరి

**ఆదిలాబాద్ ఘటన నేపథ్యంలో ఆసుపత్రుల్లో భద్రతా ప్రమాణాలపై తనిఖీలు చేపట్టాలి**

**తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జిలుకర రవికుమార్ డిమాండ్**




**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రిలో అగ్నిమాపక భద్రతా నిబంధనలను తప్పనిసరిగా అమలు చేయాలని తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జిలుకర రవికుమార్ డిమాండ్ చేశారు. ఇటీవల ఆదిలాబాద్‌లో చోటుచేసుకున్న అగ్ని ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలోని అన్ని ఆసుపత్రుల్లో భద్రతా ఏర్పాట్లను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. ఆసుపత్రుల్లో రోగులు, వారి బంధువులు, వైద్యులు, సిబ్బంది నిరంతరం ఉంటారని, ప్రమాదాలు సంభవిస్తే తీవ్ర ప్రాణనష్టం జరిగే అవకాశం ఉన్నందున ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలన్నారు.

**అధికారులు సమన్వయంతో తనిఖీలు నిర్వహించాలి:**

ప్రతి జిల్లాలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు (డీఎంహెచ్‌వోలు) ఆసుపత్రులను స్వయంగా తనిఖీ చేయాలని కోరారు. ఆసుపత్రుల్లో అగ్నిమాపక పరికరాలు, అత్యవసర హెచ్చరిక వ్యవస్థలు, అత్యవసర నిష్క్రమణ మార్గాలు, విద్యుత్ భద్రత మరియు అగ్నిమాపక శాఖ అనుమతులను పరిశీలించాలని సూచించారు. నిబంధనలు పాటించని ఆసుపత్రులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రమాదాలు జరిగిన తర్వాత స్పందించడం కాకుండా, ముందస్తుగా భద్రతా లోపాలను గుర్తించి సరిదిద్దాలని పేర్కొన్నారు. రోగుల ప్రాణ భద్రత విషయంలో నిర్లక్ష్యానికి తావులేకుండా రాష్ట్ర ప్రభుత్వం, వైద్య ఆరోగ్య శాఖ, అగ్నిమాపక శాఖ అధికారులు సమన్వయంతో క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని జిలుకర రవికుమార్ కోరారు.

## నకిరేకల్ కమల్ గార్డెన్ లో ఆత్మ శిక్షణ

**- అంతర పంటలపై రైతులకు అవగాహన**



**నల్గొండ :** నల్గొండ జిల్లా, నకిరేకల్ నియోజకవర్గంలోని కమల్ గార్డెన్ లో వ్యవసాయ శాఖ – నల్గొండ జిల్లా ఆధ్వర్యంలో ఆత్మ – ఆర్ పి ఎల్ ఆధారిత శిక్షణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు, ఎల్ డి ఓ లు మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ సబ్సిడీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ప్రధాన పంటతో పాటు అంతర పంటలు వేయడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని, నేల సారం పెరుగుతుందని తెలిపారు. అంతర పంటల సాగులో మెళకువలు, సబ్సిడీతో వచ్చే విత్తనాలు, పరికరాల గురించి అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మూడు దశాబ్దాలుగా టీడీపీతోనే నల్లారెడ్డి రాజకీయ ప్రస్థానం

**పార్టీ కోసం ఎన్నో ఒడిదుడుకుల్లోనూ పనిచేశా..**

**తగిన గుర్తింపు కల్పించాలి**



**టీడీపీ నాయకులు నల్లారెడ్డి (దబ్బల మదన భూపాల్) బేతంచెర్ల:అక్టోబర్5( ప్రజా జ్యోతి)** తెలుగుదేశం పార్టీతో మూడు దశాబ్దాలుగా కొనసాగుతూ, పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తున్నానని బేతం చెర్ల మండలం ఆర్.ఎస్. రంగాపురం ఎస్సీ కాలనీకి చెందిన టీడీపీ నాయకులు నల్లారెడ్డి (దబ్బల మదన భూపాల్) తెలిపారు. 1994లో టీడీపీతో ప్రారంభమైన తన రాజకీయ ప్రస్థానం 2026 నాటికి 30 ఏళ్లకు చేరిందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. 1994 సంవత్సరంలో దివంగత టీడీపీ నాయకులు బిజ్జం సత్యం రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరినట్లు తెలిపారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు పార్టీనే నమ్ముకుని కొనసాగుతున్నానని చెప్పారు. రాజకీయంగా ఎన్నో ఆటుపోట్లు, ఒడిదుడుకులు ఎదురైనప్పటికీ పార్టీని వీడకుండా టీడీపీ జెండాను పట్టుకుని పనిచేశానని పేర్కొన్నారు.

**పలువురు నాయకుల ఆధ్వర్యంలో పనిచేసే అవకాశం**

తెలుగుదేశం పార్టీలో పనిచేసే క్రమంలో పలువురు ముఖ్య నాయకుల నాయకత్వంలో పనిచేసే అవకాశం తనకు లభించిందని నల్లారెడ్డి తెలిపారు. మాజీ ఎమ్మెల్యేలు బిజ్జం పార్థసారథి రెడ్డి, కేఈ కృష్ణమూర్తి నాయకత్వంలో పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నానని చెప్పారు. ప్రస్తుతం ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి నాయకత్వంలో కూడా పార్టీ కోసం పనిచేస్తున్నానని తెలిపారు. పార్టీ అధికారంలో ఉన్న సమయంలోనూ, ప్రతిపక్షంలో ఉన్న సమయంలోనూ కార్యకర్తగా పార్టీకి అండగా నిలిచానని అన్నారు. పదవులు, రాజకీయ ప్రయోజనాల కంటే పార్టీ సిద్ధాంతాలు, నాయకత్వంపై నమ్మకంతోనే ఇన్నేళ్లుగా కొనసాగుతున్నానని తెలిపారు.

**పార్టీ కోసం అంకితభావంతో సేవలు**

గ్రామీణ స్థాయిలో పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేశానని నల్లారెడ్డి తెలిపారు. పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాల్లో పాల్గొంటూ కార్యకర్తలు, నాయకులతో కలిసి పనిచేశానన్నారు. టీడీపీకి కష్టకాలం వచ్చిన సందర్భాల్లోనూ కార్యకర్తగా తన బాధ్యతను నిర్వర్తించానని పేర్కొన్నారు. మూడు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఎన్నో అనుభవాలను ఎదుర్కొన్నానని, పార్టీ కోసం పనిచేసిన సంతృప్తి తనకు ఉందని చెప్పారు. భవిష్యత్తులోనూ తెలుగుదేశం పార్టీ అభివృద్ధి, బలోపేతం కోసం పనిచేస్తానని స్పష్టం చేశారు.

**తగిన గుర్తింపు ఇవ్వాలని విజ్ఞప్తి**

తన రాజకీయ ప్రస్థానాన్ని, పార్టీ పట్ల తనకున్న విధేయతను గుర్తించి ప్రస్తుత ప్రభుత్వం తగిన రాజకీయ గుర్తింపు కల్పించాలని నల్లారెడ్డి కోరారు. మూడు దశాబ్దాలుగా పార్టీనే నమ్ముకుని పనిచేస్తున్న తనలాంటి సీనియర్ కార్యకర్తలకు నాయకత్వం తగిన ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసిన కార్యకర్తలకు గుర్తింపు లభిస్తే మరింత ఉత్సాహంతో పనిచేసేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం ఇకముందు కూడా తన శక్తిమేరకు కృషి చేస్తానని నల్లారెడ్డి తెలిపారు.

## కోనేటమ్మపల్లెలో నూతన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ కమిటీ ఏర్పాటు



**ప్రజా జ్యోతి నందికొట్కూరు** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈ నెల 17న నిర్వహించనున్న ఛలో అమరావతి నూతన గ్రామ, మండల ఎమ్మార్పీఎస్--ఎంఎస్పీ అధ్యక్షుల సదస్సును విజయవంతం చేయడంలో భాగంగా నందికొట్కూరు మండలంలోని కోనేటమ్మపల్లె గ్రామంలో నూతన కమిటీని ఏర్పాటు చేశారు. నందికొట్కూరు మండల అధ్యక్షుడు కాటేపోగు జాన్ మాదిగ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడిగా బోరెల్లి యువరాజ్ మాదిగ, ఎంఎస్పీ గ్రామ అధ్యక్షుడిగా బోరెల్లి జాన్సన్ మాదిగలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు విజ్జి మాదిగ, పరిమళ రాజు మాదిగ, రత్నం మాదిగ, బోరెల్లి ప్రకాశం మాదిగతో పాటు బోరెల్లి రఘు, చంటి, దేవన్, నవీన్, నాగరాజు, రవి, నతానియేలు, తిరుపాలు, సంపత్, సురేంద్ర మాదిగలు, కనకం రమేష్ మాదిగ, బోరెల్లి ప్రతాప్ మాదిగ, కాటం కిరణ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికులకు పండుగ అడ్వాన్స్ అమౌంట్ ను పెంచాలని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కు వినతి పత్రం ఇచ్చిన ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్



**భద్రాద్రి కొత్తగూడెం :** సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని జి.ఎమ్ ఆఫీసు నందు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ సి.హెచ్ వెంకటరమణ ను కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్, ఐఎన్టీయూసీ నాయకులతో కలిసి పండుగ అడ్వాన్స్ పెంచాలని మెమొరండం ఇవ్వడం జరిగింది, జి.యం తోపాటు ఎస్.ఓ.టు.జి.ఎం గోవిందరావు, ఏజీఎం(ఈ అండ్ ఎం)వి.రామకృష్ణ, పీవీకే గ్రూప్ ఏజెంట్ రామ్ బరోస్ మాహతో లు పాల్గొన్నారు, సింగరేణి కార్మికులకు గత కొన్ని సంవత్సరాల నుండి వారి వారి ఆప్షనల్ ఆధారంగా పండగ అడ్వాన్స్ అమౌంట్ 25000/- వేల రూపాయలు ఇచ్చుచున్నారు. ఇట్టి అమౌంట్ ను ఉద్యోగుల నెలసరి జీతభత్యం నుంచి రికవరీ చేసుకుంటూ ఇవ్వడం జరుగుతుంది. మా మనవి ఏమనగా ప్రస్తుతం నిత్యవసరాలు, పండుగలకు నూతన వస్త్రాలు కొనాలంటే వాటి రేట్లు పెరగడం వల్ల అడ్వాన్స్ ఇచ్చే 25000 సరిపోకపోవడం లేదు, ఈ అడ్వాన్స్ అమౌంటు ఎలాగూ కార్మికుల నెలసరి జీతభత్యం నుండి రికవరీ చేసుకుంటారు కాబట్టి అడ్వాన్స్ అమౌంట్ ను 25,000 నుండి పెంచినట్లయి తే కార్మికులు చాలా ఆనందం గా వారి యొక్క ఉద్యోగాలు చేస్తూ కంపెనీ పురోభివృద్ధికి వారి వంతు సహకారం అంది స్తూ వారి కుటుంబాలతో ఆనందంగా ఉంటారని, అడ్వాన్స్ పెంచి ఇవ్వగలరని ఐఎన్టియుసి యూనియన్ ద్వారా జిఎం కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. జిఎం సానుకూలంగా స్పందించి పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా చూస్తానని తెలియజేశారు

## బిజినెస్

### 21 నుంచి జియో ఐపీవో!




**న్యూఢిల్లీ, అక్టోబర్ 5 :** దేశంలో అతిపెద్ద ఐపీవోకి రిలయన్స్ ఇండస్ట్రీస్‌నకు చెందిన డిజిటల్ ప్లాట్‌ఫామ్ జియో సిద్ధమవుతున్నది. ఈ నెల 21న ప్రారంభంకానున్న వాటాల విక్రయం ఈ నెల 23న ముగియనున్నదని కంపెనీకి సంబంధించిన వర్గాలు సూచనప్రాయంగా వెల్లడించాయి. ఈ డిజిటల్ సర్వీసును ఈ నెల 28న స్టాక్ మార్కెట్లో లిస్ట్ చేయాలని సంస్థ యోచిస్తున్నది. ఈ నెల చివర్లో లిస్ట్ కానున్న జియో ప్లాట్‌ఫామ్ విలువ 143-146 బిలియన్ డాలర్లు లేదా రూ.12 లక్షల కోట్ల స్థాయిలో ఉంటుందని అంచనా. ఈ ఐపీవోపై కంపెనీ వర్గాలు స్పందించడానికి నిరాకరించాయి. దేశంలో అతిపెద్ద ఐపీవో అయిన జియో ప్లాట్‌ఫామ్ ఐపీవో విలువ 3.8 బిలియన్ డాలర్ల స్థాయిలో ఉంటుందని అంచనా. 2008 తర్వాత రిలయన్స్ గ్రూపు నుంచి వస్తున్న తొలి ఐపీవో ఇదే కానున్నది. ఈ ఐపీవోకి సంబంధించి ఆగస్టు 28న మార్కెట్ నియంత్రణ మండలి సెబీకి దరఖాస్తు చేసుకున్న సంస్థ.. గత నెలలో గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది

### యాదాద్రి పవర్‌ప్లాంట్‌కు నైని బొగ్గు



హైదరాబాద్ : యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌నకు బొగ్గు కొరత సమస్యను అధిగమించేందుకు టీజీ జెన్‌కో చర్యలు చేపట్టింది. ఒడిశాలోని నైని కోల్‌బ్లాక్ నుంచి రోజుకు 16 వేల టన్ను ల బొగ్గును కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నది. ఇందుకు సంబంధించి టీజీ జెన్‌కో సీఎండీ ఎస్ హరీశ్ సోమవారం ఒడిశాలోని నైని కోల్‌బ్లాక్‌ను సందర్శించారు. ఈ పర్యటనలో భాగంగా రైల్వే వ్యాగన్ల సంఖ్యను పెంచడం, స్థానిక రవాణా అడ్డంకులను అధిగమించడంపై సీఎండీ సింగరేణి అధికారులతో ప్రధానంగా చర్చించారు. నైనిలో లభిస్తున్న నాణ్యమైన బొగ్గు యాదాద్రి ప్లాంట్‌నకు అవసరమని, ఈ సరఫరాకు సింగరేణి అధికారులు సహకరించాలని కోరారు.

# మదుపర్లూ.. జర భద్రం..
# అజ్ఞాత సలహాలను ఆచరించకండి

**ఫిన్‌ఫ్లుయెన్సర్లతో జాగ్రత్త**

**ఆకర్షణీయ రాబడులను నమ్మి మోసపోవద్దు**

**హెచ్చరించిన సెబీ చైర్మన్ తుహిన్ కాంత పాండే**

**చండీగఢ్ :** అజ్ఞాత వ్యక్తుల సలహాలను అనుసరించవద్దని, ఫిన్‌ఫ్లుయెన్సర్లతో జాగ్రత్తగా ఉండాలని, ఆకర్షణీయ రాబడులను అందజేస్తామన్న మోసపూరిత వాగ్దానాలను నమ్మవద్దంటూ క్యాపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీ చైర్మన్ తుహిన్ కాంత పాండే సోమవారం మదుపర్లను హెచ్చరించారు. పెట్టుబడులపై మదుపర్లలో అవగాహనను పెంచడం కోసం 'ప్రాజెక్ట్ జాగరూక్' కార్యక్రమాన్ని సెబీ దేశవ్యాప్తంగా ప్రారంభించింది. పంజాబ్ విశ్వవిద్యాలయంలో 'ప్రాజెక్ట్ జాగరూక్' ప్రారంభం సందర్భంగా పాండే మాట్లాడుతూ.. కేవలం ఎవరో చెప్పారని ఎవరూ ఎక్కడా పెట్టుబడులకు దిగవద్దని సూచించారు. అందరూ మదుపు చేస్తున్నారని, పెట్టుబడులపై ఏమాత్రం అవగాహన లేకుండానే తొందరపాటు నిర్ణయాలు తీసుకుంటే నష్టపోతారని హితవు పలికారు. పెట్టుబడులపై పూర్తిగా తెలుసుకున్నాకే ఓ



నిర్ణయానికి రావడం ఉత్తమమని సలహా ఇచ్చారు.

**రెగ్యులేటెడ్ ప్రొడక్ట్స్‌ను వాడాలి**

గడిచిన దశాబ్దకాలంలో భారతీయ క్యాపిటల్ మార్కెట్లలో మదుపర్ల సంఖ్య గణనీయంగా పెరిగిందని పాండే గుర్తుచేశారు. ఈ క్రమంలోనే మోసపూరిత పెట్టుబడులపట్ల జాగ్రత్తగా ఉండాలని పిలుపునిచ్చారు. అందుకే సెబీ నియంత్రణలోని ఉత్పత్తులు, వేదికలు, సంస్థలనే పెట్టుబడుల విషయంలో వినియోగించాలని సూచించారు. ఇక కెరియర్ ఆరంభంలోనే యువత పెట్టుబడులను మొదలుపెడితే లాభదాయకమని, మదుపును కొనసాగిస్తూపోతే చక్రవడ్డీ ప్రయోజనాలు అందుతాయని సలహా ఇచ్చారు.

**11 ప్రాంతీయ భాషల్లో..**

దేశవ్యాప్తంగా మోసపూరిత పెట్టుబడులపై మదుపర్లను అప్రమత్తం చేయడానికి ఇంగ్లిష్, హిందీతోపాటు మరో 11 ప్రాంతీయ భాషల్లోనూ అవగాహన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్టు పాండే తెలిపారు. టెలివిజన్, ప్రింట్, రేడియో, సినిమా, ఔట్‌డోర్ మీడియా, డిజిటల్ ప్లాట్‌ఫామ్స్, సోషల్ మీడియా, ఓటీటీ, వాట్సాప్ సహా ఇతర భౌతిక మార్గాల్లోనూ అమాయక మదుపర్ల ప్రయోజనాల రక్షణకు కృషి చేస్తున్నట్టు వివరించారు. 'ప్రాజెక్ట్ జాగరూక్'లో భాగంగా సెబీ, స్టాక్ ఎక్స్ఛేంజీలు, డిపాజిటరీలు, భారతీయ మ్యూచువల్ ఫండ్స్ అసోసియేషన్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సెక్యూరిటీస్ మార్కెట్లు కలిసి సమన్వయంతో, పరస్పర సహకారంతో పనిచేస్తున్నట్టు తెలిపారు. అలాగే యూనివర్సిటీల్లోనూ ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ కార్యక్రమాలకు ప్లాన్ చేస్తున్నట్టు సెబీ చీఫ్ పాండే చెప్పారు.

# ఇండిగో విమాన చార్జీలకు రెక్కలు

**న్యూఢిల్లీ :** విమాన టికెట్ల ధరలకు రెక్కలొచ్చాయి. ఇంధన సర్‌చార్జిలను పెంచుతూ దేశీయ విమానయాన దిగ్గజం ఇండిగో తీసుకున్న నిర్ణయంతో విమాన టికెట్ ధరలు పెరిగాయి. ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా విమాన చార్జీలు రూ.100 నుంచి రూ.350 వరకు పెరుగనున్నాయి. ఈ పెరిగిన ధరలు మంగళవారం నుంచి అమల్లోకి రానున్నట్టు సంస్థ ఒక ప్రకటనలో వెల్లడించింది. అలాగే అంతర్జాతీయ రూట్లలో ప్రయాణించేవారిపై కూడా మరింత భారం పడనున్నది. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా గడిచిన నెల రోజుల్లో ఇంధన ధరలు 14 శాతం వరకు పెరిగాయని, దీంతో సంస్థపై పడుతున ఆర్థిక భారాన్ని తగ్గించుకోవడంలో భాగంగా సర్‌చార్జిని పెంచినట్టు పేర్కొంది. ఏప్రిల్ నెల నుంచి ఇప్పటి వరకు సర్‌చార్జిని పెంచడం ఇది రెండోసారి. 500 కిలోమీటర్ల దూరం వరకు ఫ్యూయల్ సర్‌చార్జిని రూ.375గా వసూలు చేయనుండగా, 501 నుంచి 1,000 కిలోమీటర్ల వరకు రూ.600, 1001-1,500 కిలోమీటర్ల వరకు రూ.900, 1,500-2 వేల కిలోమీటర్ల వరకు రూ.1,150 చొప్పున వసూలు చేయనున్నది. అలాగే 2 వేల కిలోమీటర్ల పైగా ప్రయాణంపై రూ.1,300 ఫ్యూయల్ సర్‌చార్జిని విధిస్తున్నది. భారత్ నుంచి సార్క్ దేశాల మధ్య




నడిచే విమాన సర్వీసుల్లో ఫ్యూయల్ సర్‌చార్జిని రూ.1,000 నుంచి రూ.3 వేల వరకు, ఆఫ్రికా దేశాలకు రూ.6 వేల చొప్పున, యూరప్ సర్వీసులకు రూ.10 వేల చొప్పున వసూలు చేయనున్నది.

# పాకిస్తాన్ టీ20 జట్టుకు కొత్త కెప్టెన్

పాకిస్తాన్ క్రికెట్‌లో కీలక మార్పు చోటు చేసుకుంది. ఆ దేశ టీ20 జట్టుకు కొత్త కెప్టెన్‌ను ఎంపిక చేశారు. ఏషియన్ గేమ్స్‌లో తాత్కాలిక సారథిగా వ్యవహరించిన సాహిబ్‌జాదా ఫర్హాన్‌కు పూర్తి స్థాయి టీ20 కెప్టెన్‌గా బాధ్యతలు అప్పజెప్పారు. త్వరలో స్వదేశంలో శ్రీలంకతో జరిగే మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌తో ఫర్హాన్ ఛార్జ్ తీసుకుంటాడు. ఇప్పటివరకు పాక్ టీ20 కెప్టెన్‌గా సల్మాన్ అఘా వ్యవహరించాడు. శ్రీలంకతో టీ20 సిరీస్ అక్టోబర్ 9, 11, 13 తేదీల్లో జరుగుతుంది. ఈ సిరీస్ కోసం పాక్ జట్టును కూడా ప్రకటించారు. ఈ జట్టులో స్టార్ ప్లేయర్లు బాబర్ ఆజమ్, షాహీన్ షా అఫ్రిదికి చోటు దక్కలేదు. అయితే ఈ ఇద్దరినీ ఆతర్వాత పాక్‌లోనే జరిగే వన్డే ట్రై సిరీస్‌కు ఎంపిక చేశారు.

ఈ ట్రై సిరీస్ అక్టోబర్ 18 నుంచి ప్రారంభమవుతుంది. ఈ టోర్నీలో పాక్, శ్రీలంకతో పాటు ఇంగ్లండ్ పాల్గొంటుంది. వన్డే టోర్నీలో పాక్ కెప్టెన్‌గా షాహీన్ అఫ్రిది వ్యవహరిస్తాడు.

**శ్రీలంకతో టీ20 సిరీస్‌కు పాక్ జట్టు**

సాహిబ్‌జాదా ఫర్హాన్ (కెప్టెన్), అబ్దుల్ సమద్, అబ్రార్ అహ్మద్, అరాఫత్ మిన్హాస్, ఫఖర్ జమాన్, హసన్ నవాజ్, మహ్మద్ ఇమ్రాన్, ఖ్వాజా నఫే (వికెట్‌కీపర్), మాజ్ సదాఖత్, నసీమ్ షా, రజావుల్లా, సైమ్ అయూబ్, సల్మాన్ మిర్జా, షాదాబ్ ఖాన్, సుఫియాన్ ముకీమ్.




**వన్డే ట్రై సిరీస్ కోసం పాక్ జట్టు**

షాహీన్ అఫ్రిది (కెప్టెన్), అబ్రార్ అహ్మద్, అరాఫత్ మిన్హాస్, బాబర్ ఆజమ్, ఫహీమ్ అష్రఫ్, ఫఖర్ జమాన్, హారిస్ రౌఫ్, హసన్ నవాజ్, ఘాజీ ఘోరి (వికెట్‌కీపర్), నసీమ్ షా, రజావుల్లా, సాద్ బైగ్ (వికెట్‌కీపర్), సైమ్ అయూబ్, సల్మాన్ అలీ ఆఘా, షాదాబ్ ఖాన్, సుఫియాన్ ముకీమ్

# రేపటి నుంచి మాస్టర్స్ సూపర్ క్రికెట్ లీగ్

**హైదరాబాద్ :** క్రికెటర్‌గా రాణించాలన్న ఆకాంక్ష ఉన్నప్పటికీ వివిధ కారణాలతో ఆ కెరీర్‌ను కొనసాగించలేక ఇతర రంగాల్లో స్థిరపడిన వారిలోని ప్రతిభను వెలికితీసేందుకు మాస్టర్స్ క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ హైదరాబాద్ (ఎంసీఏహెచ్)ను ఏర్పాటు చేసినట్లు ఆ సంఘం అధ్యక్షుడు ఎస్పీ రెడ్డి తెలిపారు. ఇందులో తొలి ప్రయత్నంగా ఈ నెల 7వ తేదీ నుంచి రెనోవా మాస్టర్స్ సూపర్ క్రికెట్ లీగ్ (ఎంఎస్ఎల్) నిర్వహిస్తున్నట్టు సోమవారం ప్రకటించారు. ఈ లీగ్ విన్నర్ ట్రోఫీని సినీ నటుడు అలీ ఆవిష్కరించారు. ఐదు రోజుల పాటు జరిగే టోర్నీలో కేఎల్‌ఆర్ ట్రాన్స్‌ఫార్మర్స్, మా స్పేసెస్, రేజింగ్ బుల్స్, జూపర్ ఎల్ఈడీ బుల్లెట్స్, సన్‌క్రెస్ట్ వారియర్స్, టెర్మినస్, రీట్ మేవరిక్స్ జట్లు బరిలోకి దిగనున్నాయి. 11న ఫైనల్ మ్యాచ్ జరగనుంది.



## స్పోర్ట్స్

### వైభవ్ వెయిట్ చేయాల్సిందే!




**లక్నో:** టీమిండియా యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ టీ20 జట్టులో సుస్థిర స్థానం సంపాదించాలంటే మరికొంతకాలం వేచి చూడక తప్పేట్టు లేదు. మంచి ఫామ్‌లో ఉన్న అతడిని వెస్టిండీస్‌తో సిరీస్‌లో ఆడిస్తారా? లేక ఓపెనర్లుగా అభిషేక్-సంజూనే కొనసాగిస్తారా? అని చర్చలు సాగుతున్న నేపథ్యంలో భారత ప్రధాన కోచ్ గౌతం గంభీర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. గౌతీ స్పందిస్తూ.. 'ఇది నాక్కూడా కొత్త అనుభవమే. అతడు (వైభవ్) మంచి ఫామ్‌లో ఉన్నాడు. కానీ జట్టులో కొంతకాలంగా నిలకడగా రాణిస్తున్న నైపుణ్యం కల్గిన ఆటగాళ్లను తీసేసి ఉన్నఫళంగా అతడిని తీసుకోవడం కరెక్ట్ కాదు. ఈ విషయాన్ని నేను వైభవ్‌కు అర్థమయ్యేలా చెప్పా. అతడు ఇంకొంత కాలం వేచి చూడాల్సిందే. ఒకవేళ వైభవ్‌ను ఆడించాల్సి వస్తే అభిషేక్, సంజూలలో ఎవరిని తప్పించాలన్నది చాలా కష్టమైన ప్రశ్న. గత రెండేండ్లుగా మెరుగ్గా ఆడుతున్న ఈ జోడీని మూడు, నాలుగు మ్యాచుల్లో సరిగ్గా ఆడలేదని, అదీగాక ఒక యువ ఆటగాడి కోసం తప్పించడం సరైన నిర్ణయం కాదు' అని చెప్పుకొచ్చాడు. జట్టు ఎంపిక విషయంలో మ్యాచ్‌కు తగ్గట్టు పరిస్థితులను బట్టి కెప్టెన్, కోచ్ నిర్ణయాలు తీసుకుంటారే తప్ప సోషల్ మీడియా ఒత్తిడితో టీమ్‌ను ఎంపిక చేయబోమని గౌతీ నొక్కిచెప్పాడు.

### తన్మయ్ సిక్సర్.. 174 రన్స్‌కే ఆస్ట్రేలియా ఆలౌట్

**అహ్మదాబాద్ :** సొంతగడ్డపై భారత అండర్-19 జట్టు ఆస్ట్రేలియాకు చుక్కలు చూపిస్తున్నది. ఇదివరకే వన్డే సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసి తొలి టెస్టులోనూ నెగ్గిన జోష్‌లో ఉన్న యువ భారత్.. సోమవారం నుంచి మొదలైన రెండో అనధికారిక టెస్టులోనూ సత్తాచాటింది. యువ స్పిన్నర్ తన్మయ్ బలోడా (6/32) ఆరు వికెట్లతో విజృంభించిన వేళ తొలి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 174 రన్స్‌కే కుప్పకూలింది. అతడికి తోడు అయాన్ ఖాన్ (2/45) సైతం రాణించాడు. మొదటి రోజు ఆట ముగిసే సమయానికి భారత జట్టు 2 వికెట్లు కోల్పోయి 38 రన్స్ చేసింది.






# రెట్టింపు కామెడీతో 'హుషారు-2'

2018లో విడుదలై విజయవంతమైన 'హుషారు' చిత్రానికి సీక్వెల్ తెరకెక్కుతున్నది. సోమవారం 'హుషారు-2' సీక్వెల్‌ను అధికారికంగా ప్రకటించారు. రాహుల్ రామకృష్ణ, అశోక్ గల్లా, రవి ఆంథోని, దినేష్‌తేజ్, శశిధర్ కోచర్లకోట తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి శ్రీహర్ష దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సందర్భంగా విడుదల చేసిన అనౌన్స్‌మెంట్ పోస్టర్ ఆసక్తినిరేకెత్తిస్తున్నది. నేటి ట్రెండ్‌కు తగినట్లుగా విభిన్న కథాంశంతో ఆద్యంతం కామెడీ ప్రధానంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నామని దర్శకుడు తెలిపారు. తొలిభాగానికి మించిన రెట్టింపు వినోదంతో ఈ సీక్వెల్‌ను ఉంటుందని, షూటింగ్ పూర్తయిందని, ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయని మేకర్స్ తెలిపారు. ఈ ఏడాది చివరలో చిత్రాన్ని విడుదల చేయబోతున్నారు. ఈ చిత్రానికి కెమెరా: సన్ని ఎం ఆర్, నిర్మాతలు: రాహుల్ వర్మ, కె.వీణా రాణి, కె.హనుమంత్ రాజు, రచన-దర్శకత్వం: శ్రీహర్ష కొనుగంటి

# గ్రిప్పింగ్ హారర్ ఎలిమెంట్స్‌తో 418

ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ మైత్రీమూవీమేకర్స్ నుంచి రానున్న ఇంటెన్స్ హారర్ థ్రిల్లర్ '418'. అగ్ర దర్శకుడు ప్రశాంత్ నీల్ సమర్పిస్తున్న ఈ చిత్రంలో చైత్ర ఆచార్, సూర్యరాజ్, చరణ్ లక్కరాజు, ప్రీతి పగడాల, శశాంక్ పాటిల్ కీలకపాత్రధారులు. కీర్తన్ నాదగౌడ దర్శకుడిగా పరిచయం అవుతున్న ఈ చిత్రం దసరా కానుకగా ఈ నెల 23న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానున్నది. హారర్ మిస్టరీతో ఈ సినిమా సంచలనం సృష్టించడం ఖాయమని, స్టన్నింగ్ విజువల్స్, చిల్లింగ్ పెర్ఫార్మెన్స్, హంటింగ్ స్కోర్, సూపర్ నేచురల్ థ్రిల్స్‌తో గ్రిప్పింగ్ హారర్ ఎక్స్‌పీరియన్స్‌ను ఈ సినిమా అందివ్వబోతున్నదని మేకర్స్ చెబుతున్నారు. ఈ చిత్రానికి కెమెరా: దినేష్ దివాకర్, సంగీతం: వెంకీ జీజీ, నిర్మాతలు: నవీన్ యెర్నేని, యలమంచిలి రవిశంకర్.



## భయపెట్టే పోతిరెడ్డిపల్లి

పవన్, మౌనిక, సిరి ప్రధానపాత్రధారులుగా రూపొందుతున్న హారర్ థ్రిల్లర్ 'పోతిరెడ్డిపల్లి'. అశోక్ రొయ్య దర్శకత్వంలో జేరమ్ విష్ణు నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రారంభోత్సవం సోమవారం హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ముహూర్తపు సన్నివేశానికి సీనియర్ నటుడు బాబూమోహన్ క్లాప్ కొట్టగా, ప్రముఖ దర్శకుడు, కొరియోగ్రాఫర్ అమ్మ రాజశేఖర్ కెమెరా స్విచాన్ చేశారు. ప్రముఖ దర్శకుడు వీఎన్ ఆదిత్య తొలిషాట్‌కు గౌరవ దర్శకత్వం వహించారు. మాజీ డిప్యూటీ సీఎం రాజయ్య, రాజ్యసభ సభ్యుడు, ఆర్.కృష్ణయ్య, దర్శకుడు వి.సముద్ర, ఓయూ శంకర్ గుండేటి ఈ కార్యక్రమానికి అతిథులుగా విచ్చేసి చిత్రబృందానికి శుభాకాంక్షలు అందించారు. ఆసక్తికరమైన హారర్ థ్రిల్లర్ కథాంశంతో ఈ సినిమా రూపొందుతున్నదని హీరో పవన్ తెలిపారు. ఇరుముడి సాయిస్వరూప్, సునీత మనోహర్, ఆనంద్ తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈచిత్రానికి సంగీతం: ర్యాప్ రాక్ షకీల్, సమర్పణ: త్రిపుర మీడియా, ఆరాధ్య క్రియేషన్స్.



## 'కాకా' మూవీ.. కీలక పాత్రలో బాలీవుడ్ నటుడు

చిరంజీవి ప్రధాన పాత్రలో, దర్శకుడు బాబీ తెరకెక్కిస్తున్న చిత్రం 'కాకా'. ఈ సినిమా 2027 జనవరి 13న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో చిరంజీవి 'కదిరి కాళిదాస్'గా కనిపించనున్నారు. అయితే తాజాగా మేకర్స్ ఈ సినిమా నుంచి ఓ ఆసక్తికర విషయాన్ని వెల్లడించారు. ఈ చిత్రంలో బాలీవుడ్ దర్శక, నటుడు అనురాగ్ కశ్యప్ కీలక పాత్ర పోషిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు అధికారిక ప్రకటన విడుదల చేశారు. దర్శకుడు బాబీ ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టారు.'ఓ పవర్‌ఫుల్ పాత్ర కోసం ప్రముఖ దర్శక, నటుడు అనురాగ్ కశ్యప్‌ను 'కాకా' చిత్రబృందం ఎంపిక చేసింది. ఈ సినిమాలో ఆయన అత్యంత కీలకమైన పాత్రలో కనిపించనున్నారు' అని ఆయన పేర్కొన్నారు.





# అప్పులన్నీ తీరిస్తే అదే ఆనందం

ప్రస్తుతం వరుస విజయాలతో దూసుకుపోతున్నారు హీరో కిరణ్ అబ్బవరం. స్వీయ దర్శకత్వంలో ఆయన నటిస్తున్న తాజా చిత్రానికి 'రియాలిటీ' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. జాయ్ ఫిల్మ్స్ పతాకంపై సుధాకర్ చాగంటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం మచిలీపట్నంలో చిత్రీకరణ జరుగుతున్నది. సోమవారం టైటిల్‌ను ప్రకటిస్తూ గ్లింప్స్‌ని విడుదల చేశారు. ఇందులో హోటల్‌ను నడుపుకునే ఆనంద్ అనే వ్యక్తిగా కనిపించారు కిరణ్ అబ్బవరం. కుటుంబానికి ఉన్న అప్పులన్నీ తీర్చినరోజే తనకు నిజమైన ఆనందమని చెబుతుంటాడు. మధ్యతరగతి యువకుడి జీవితాన్ని ప్రతిబింబిస్తూ 'రియాలిటీ' టైటిల్‌కు తగినట్లుగా ఆయన పాత్ర సాగింది. డిసెంబర్ 25న ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నట్లు మేకర్స్ తెలిపారు. దేవికాభట్, శరత్‌కుమార్, సాయికుమార్, రోహిణి, అన్నపూర్ణమ్మ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: భీమ్స్ సిసిరోలియో, రచన-దర్శకత్వం: కిరణ్ అబ్బవరం.

# సాధారణ టికెట్ రేట్లతోనే 'రణబాలి'

అగ్ర హీరో విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జంటగా నటిస్తున్న పీరియాడిక్ చిత్రం 'రణబాలి' ఈ నెల 16న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతున్నది. ఇప్పటికే ఈ సినిమాపై భారీ అంచనాలేర్పడ్డాయి. ఈ నేపథ్యంలో చిత్రబృందం ప్రచార కార్యక్రమాల్లో బిజీగా గడుపుతున్నది. ఈ సినిమా టికెట్ రేట్లను పెంచబోమని, సాధారణ రేట్లకే సినిమాను ప్రదర్శించబోతున్నామని మేకర్స్ సోషల్‌మీడియా ద్వారా వెల్లడించారు. ఏపీలో ఈ సినిమా ధరల్ని పెంచబోతున్నారనే వార్తల్ని చిత్రబృందం ఖండించింది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో టికెట్ రేట్ల పెంపు కోసం ప్రభుత్వాలకు ఎలాంటి దరఖాస్తు చేయలేదని, సినిమా కంటెంట్‌పై తమకు పూర్తి నమ్మకం ఉందని మేకర్స్ ఆ ప్రకటనలో వెల్లడించారు. రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై వై.రవిశంకర్, నవీన్ యెర్నేని ఈ చిత్రాన్ని నిర్మించారు. 8వ తేదీన ట్రైలర్: 'రణబాలి' ట్రైలర్‌ను ఈ నెల 8న విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ తెలిపారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కు అద్భుతమైన స్పందన లభిస్తున్నదని, విజయ్-రష్మిక ఇంటర్వ్యూలు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయని మేకర్స్ ఆనందం వ్యక్తం చేశారు.




Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,